శ్రీ [illegible] పరబ్రహ్మణేనమః

శ్రీ నరసింహకవి ప్రణీతంబైన.

శ్రీ యిగుడూరు - కృష్ణవిజయ మను

కంసవధ నాటకము



సి.వి. కృష్ణా బుక్‌డిపో,

4. వడమలై మేస్త్రి మొదటి సందు,

సౌకారుపేట పోస్టు మదరాసు.

[illegible]] 1949 [0-8-0

మేహ సంజీవిని

మేహసంబంధమైన సమస్తబాధ్యంబులను సంజీవి పరస్త్రీలసంభోగ వలన కలుగు సకల వ్యాధులను ఖండించును. ఇం[illegible] తల్లిదండ్రులయుండి కుమారునికి కలుగుట, మాతయుండి కుమా కలుగుట, ఈబాధ్యంగబులన్నిటిని సమూలంబుగ పారదోలును. గుహ్య వ్యాధులు.—చెవులు లావుబారుట, ముక్కు తినుకొనిపోవుట మూల, అర్ధకర్రలు కొరుకు, ఆసనసంబంధమైన మూలవ్యా పెల్లసవాయి, గ్రంధి, మేహతామర, మచ్చలు, మేహపొక్కులు, సెగ, మూత్రముతోవచ్చు చెడు వ్యాధులు, నడుమునొప్పులు, వ్యాధి, అధిక మేహమువలన వచ్చు పచ్చకామెర్లు, మూలకో నోగు కాళ్ళవలె పుట్టుట మొదలగున మేహరోగములను నూర్య శేషమున్ను కలుగ జేయును. మేహరోగంబులను ఖండించు దీనికిమించిన ఔషధంబు లేదు గ్యారంటీగా వశ్యపరచి చెప్పగ ఔషధముతో పత్యపునోటీసు పంపబడును. తమరియొక్క వ్యాధి ఎ దినములుగాయున్నది వివరం తెలియ పర్చవలెను. మీ ఉత్తరంబు ల్యంబుగా యుంచబడును. 5 పూ. మూ॥ 5-0-0

రక్తశుద్ధి అయఃకాంత ద్రావకము

తెల్లని వెంట్రుకలు నల్లనగును. పురుగులు కత్తిరించుటయు అధిక వుష్ణమువలన రాలిన వెంట్రుకలను మరల పెరుగనిచ్చును. క చేతులు కాళ్ళమంటలను పోగొట్టును. ముఖమునకు తేజస్సు కలుగ జేయును. దేహమునందుండు వుష్ణమును పోగొట్టి చేతుల కాళ్ళ నడుములలో గలుగు అశక్తత నొప్పులను పోగొట్టి బలమునిచ్చును ధాతుత్వ వాయువులను రోగమండలములో యెన్నటికిని రానివ్వక సహజముగ నున్న జీర్ణశక్తి కలిగించును. వదలిన నరములను బలపరచి దృఢత కలుగ జేయుటలో దీనికిమించిన ఔషధము నింకొకటి లేదు. గోళ్ళు కండ్లగోను నెత్తురులేక తెల్లబారియున్నవారు యీ ద్రావకమును మండలము 40 రోజులు సేవించినయెడల దేహమాధ్యంతం క్రమును వ్యాపించును ధాతుత్వపు పసిమిరి పాండుగుల్మం చేతుల వాపు గుండెనొప్పి మొదలగువాటన్నిటి 8 రోజులలో స్వస్థపరచును.

1 మండలం ఒక రోజులకు 2-0-0 డిటో 3-మండలములు

సి, వి. కృష్ణా బుక్ డిపో.,

తపాలు పెట్టె నెం. 1805 మదరాసు 1.

శ్రీ యగుదూరు - కృష్ణవిజయ మను

కంసవధ నాటకము

బయ్యంకి - కృష్ణస్వామిశాస్త్రి గారిచే కాపీరైట్ హక్కునుపొంది

సి. వి. కృష్ణా బుక్‌డిపో,

4 వడమల్లై మేస్త్రి మొదటి సందు,

సౌకారుపేట పోస్టు మదరాసు.

[0-8-0



[illegible]

దయును మలబంధకము లేక నానాటికి బలమును నా [illegible]
యును పాతములయుండక కడుపును శుచిచేయును 1 [illegible]

సెగరోగనివారిణి



మూత్రము వెడలునపుడు పోట్లు మంటలు మూత్ర[illegible]
నుండి తెల్లగాగాని పచ్చగాగాని చీమువంటి ద్రవము [illegible]
పొత్తికడుపు నరములు బిగదీయుట మూత్రకోశమున పో[illegible]
తరుచుగా విసర్జనంచేయుట మూత్రం బొట్లుబొట్లుగా వెడల[illegible]
మొదలగు గుణంబులలో సెగరోగం ప్రారంభించిన వెంటనే [illegible]
ద్రావకం రోజు మూడు వేళలు సేవించిన నాళముదగ్గర వుండుమూని చీము[illegible]
[illegible]గల్గి మూత్రము ధారాళముగా వెడలును నాళములయందలి [illegible]
[illegible] ఈ ద్రావకము పాత సెగరోగములను గూడా [illegible]
[illegible] (గనేరియాకు సంజీవి) దీనివెల 1-4-

చంద్రామృతము

A 703

ఇది ఒకసీసా దగ్గరయున్న వేరేవైద్యుడు అవసరంలేదు [illegible]
రోగములను పోగొట్టును ప్రతివారి వెంటను వుండదగినది [illegible]
[illegible] దీనిని పైకిబూసిన దెబ్బలు [illegible]
నొప్పులు మొదలగునవి పాదతామర చిడుము మొదలగు చర్మవ్యాధు[illegible]
[illegible]
[illegible] అజీర్ణము శూల దగ్గులు కడుపులోబల్ల [illegible]
[illegible] మొదలగు సకల రోగములను [illegible]
[illegible] లేదు [illegible]
దీనివెల సీసా 1-8 [illegible]

శ్రీ [illegible]

శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః

శ్రీ [illegible] రచించిన

శ్రీ యిగుదూరు - కృష్ణవిజయమను

కంసవధ నాటకము.

—: * :—

శ్రీభూశ్రుతి ముఖాబ్జవద్య సుహృదం [illegible] రాంఘ్రిద్వయం।
సం[illegible] [illegible] [illegible] [illegible] హరిం।
కాకుత్స్థాన్వయశేఖరం భవహరం కౌసల్య గర్భోద్భవం।
శ్రీనాథం యిగుదూరి వాసమనిశం శ్రీరామచంద్రం భజే॥

ద్విపద

శ్రీ గణాధిపుని చిత్తంబునందు ♦ బాగుగా భజియించి వార[illegible]
[illegible] ♦ వ్యాసవాల్మీకాది వరపూర్వకవుల ♦ భాసురంబుగ మది ప్రస్తు[illegible]
[illegible] ♦ కరమర్థితో యాంధ్ర కవులను దలచి ♦ గురుతరంబుగ బాలగురుల[illegible]
[illegible] ♦ దశరధసుతు పేర దైత్యారి పేర ♦ పశుపతిచాప విభంజను పేర ♦
[illegible]త్మజ రఘురామ భద్రుని పేర ♦ ధరణిలో యిగుదూరు ధాముని పేర ♦
[illegible] విరివిగా నాయందు వృత్తాంతమెల్ల ♦
[illegible]చింతు శ్రీకృష్ణ విజయనాటకము ♦ వనజనాభుని పాద వనజసంభవుల ♦
[illegible]రయ్య బుధులార విన్నవించెదను ♦ యిగుదుపురివాసుండ [illegible]
[illegible] [illegible] గుణుల [illegible] ♦ ధాత్రి నరసింహ [illegible]
[illegible] ♦ గోత్రపవిత్రుండ కోవిదహితుడ ♦ [illegible]
[illegible] నారసింహాఖ్యుండ ♦ పొందుగా [illegible] ♦
[illegible] ♦ [illegible] ♦
[illegible] ♦ [illegible] ♦
[illegible] ♦ [illegible] ♦
[illegible] నాటకము ♦ [illegible] ♦
[illegible] ♦ [illegible] ♦

[illegible]

సీ॥ ధరదతు [illegible] విద్యా[illegible] [illegible]
[illegible]ంబువారు ♦ విపులవట్యా[illegible] [illegible]
[illegible]ంబువారు ♦ [illegible]
[illegible]ంబువారు ♦ [illegible] శాస్త్ర [illegible]
రసావ్యయంబువారు ♦ [illegible] ♦ [illegible]
[illegible] [illegible] ♦ [illegible] పవిత్రకరుడు [illegible]
[illegible]నాథ్యుండు [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible]
[illegible]ండుగలడా [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible]
[illegible]వంటి [illegible] ♦ సీతా [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible]
[illegible] గిరిబాట్లనగరి॥ సీ॥ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible] శ్రీ
[illegible] ధర [illegible]॥ [illegible]
[illegible] । [illegible] । [illegible] ।
[illegible] । [illegible]
[illegible] సుబ్బమాంబను [illegible] ॥ [illegible]
[illegible] । శ్రీధర చరణా [illegible] । [illegible] ।
సాధుమతి సుబ్బమాంబ సాధ్వి [illegible] । [illegible]
[illegible] । సుగుణ [illegible] । [illegible]
సుబ్బ[illegible] । [illegible]॥ [illegible]
[illegible] । [illegible] । [illegible]
[illegible] ♦ [illegible] । సీ॥ సకల శాస్త్ర[illegible]
[illegible] సకలపురాణ [illegible] । [illegible]
[illegible] విమల[illegible] [illegible] । జగతి [illegible]

[illegible] । [illegible] । ధూతేసు[illegible] బాగనవకంబే॥

గ్రంథాధిపతి నివాసస్థానాది వర్ణనము

సీ॥ శ్రీకరంబుగ బుధ సేవ్యమై మణిగణ్య హాటకద్వార కవాట ములును । వజ్రనికేతన వైడూర్యమాణిక్య గోపురప్రాసాద గృహ్యములను సౌందర్యసోపాన సౌధ[illegible] ప్ర[illegible] ప్రఘాణములను । మణిప్రవాళ [illegible] ప్రకోష్ఠ్యానములను । [illegible] శృంగార[illegible] । [illegible] రంబు । [illegible] । [illegible] పురంబూ॥ క॥ [illegible] । [illegible] పదవుల లోన । శ్రీ[illegible] । [illegible] వహించె॥ క॥ అచ్యుత [illegible] । [illegible] తొల్లియాగ మునుచేసిభువి । [illegible] । [illegible] వెలసె [illegible]॥ గీ॥ ఇట్టి [illegible] సంపుండి । విమలమతి[illegible] శ్రీరామ [illegible] । [illegible] విశేషచిత్ర చిత్తుడై చాలసంభ్ర[illegible]॥ గీ॥ [illegible] సంవ త్సరమున । శుభ[illegible] । [illegible] బిలిపించి వెంకట జరస[illegible] । [illegible]॥ కం॥ [illegible] రగతి । [illegible] । [illegible] కృతిసేయుము నాటకముగ కృష్ణవిజయంబు॥ గీ॥ [illegible] దానతివ్వగ నేను భ[illegible] । చెప్పబూనినాడ శ్రీ కృష్ణవిజయంబు । వినుడు[illegible] విబుధులార॥

కథా ప్రారంభము

[illegible]

శ్రీ[illegible] । [illegible]

[illegible] ♦ చిన్ని కేశవుండు పి విశ్వంభరుండు ♦ కృష్ణుడై [illegible]
మునకు ♦ ముక్కువజ్రాంచి మాతులుండైన ♦ కక్కసరు[illegible]
బంపె ♦ కరుణించిరక్కథా క్రమమెల్లనాకు ♦ విరివిగా దెలుపం[illegible]
పింపుమనిన ♦ జననాయకునిచూచి సమ్మునీశ్వరుడు ♦ వనితశిరస్త్రై[illegible]
వంబునందు ♦ ధారుణియుగుదూరి ధాముడై వెలయు ♦ శ్రీరామచంద్ర[illegible]
కెలువంగదలచి ♦ పలనొప్పగా కంస వధయనుపేర ♦ విలసిల్లు శ్రీకృష్ణ
విజయక్రమంబు ♦ సలలితంబుగ బరీక్షన్మహీంద్రునకు ♦ దెలుపంగబూను
తద్విధమెట్టులనిన।

చోపుదారి వేషము - దర్వు - ఆదితాళము

చోపుదారివాడువచ్చె ♦ సొంపుమీరగా। సొంపుమీరగాను కంస భూపతి సభ జేరవేగ। చోపు। చుక్కబొట్టునుదుటబెట్టి చెంగులమాల గట్టి ♦ మక్కువతో రాజవీధి నిక్కినిక్కి చూచుకొనుచు। చోపు। సీటు మీరగాను పట్టునిల్వుటంగి తొడగుకొన ♦ గోటిమీర మీసములు దీటు కొనుచు వాటముగను। చోపు। గట్టిగా మొల దట్టియందు విట్టలముగా నూరుజెక్కి ♦ పట్టుగా యిరుదూరి రామా పట్టభద్రు సన్నుకొనుచు। చోపుదారివాడువచ్చె।

సంధి-వచనము। ఇవ్విధంబున సభామంటపంబు చేరవచ్చి సభికులంగాంచి యిట్లనియె.

చో పు దా రి వా క్య ము

ఓహో మంత్రులారా! ఓహో సామంతులారా! ఓహో భట నట గాయకాద్యఖిల పౌరవర్గంబులారా! మనప్రభుండగు కంసమహీపాలుండు సభామంటపమునకు వచ్చుచున్నవాడుగావున మనపురంబులోగల యంతంబగు మందిరంబులు సందులుగొందులు బజారులు మేడలుగోడలు ఉప్పరిగలు చప్పరంబులు గుర్భు గోపురంబులు మొదలుగాగల రాజగృహంబులు ఇందిరా సుందరు డెంతంబొసంతంబునొంద సుందరంబుగా శృంగారించండోయి వారులారా।

మంచిది అలాగే శృంగారించి యున్నామోయి చోపుదారీ!

సంధి-వాక్యము। వ। ఇట్లున్నసమయంబున।

కంసుని వేషము-దర్వు-నాటరాగము-ఆదితాళము

కంసభూవిభుండు వెడలెను ♦ సభ జేరవేగ। కంస। కంసభూవిభుండు వెడలె కడుమదంబుమీర నృపా ♦ త్రింపు నిరుగడలందు గొల్వ ధరణి

[illegible] కంస! పాటకపదరత్న మణికిరీట కుండలములతోను
[illegible] నాటకల్లుచుంతనేగ। కంస। ధారుణి యుగములు
[illegible]భామునదయిన రాజవిభుని పాదపద్మమున మానసమున పలువిధముల
[illegible]చున్నాడు। కంస।

చోపుదారి కైవారము

సమస్తపరివార ప్రదీపిత సుధర్మవిమాత్మమణి మయానేకలంకృత సింహాసనాసీనావధరాక్। దినమణిగణసకిరణసన్నిభ నవరత్నఖచిత కేయూర కటకాంగుళీయక మకరకుండల కిరీటప్రభాజాల విరాజమానా వధరాక్। నిఖిలనృపాలహిత పురోహిత మంత్రిసామంత ప్రధాన దవ్వారిక సేనాపతి దండనాయక విలాసినీ సహస్రోపహారపరివృతావధరాక్। చటులతరవిద్వేష గంధసింధుర గర్వనిర్వాహరణ కంఠీరవావధరాక్। భోజకులపయః పారావార రాకాసుధాకరోగ్రసేన తనూభవా వధరాక్। కంస మహీపాలా వధరాక్।

కంసుని వాక్యము। వ। ఆహా రౌరి చోపుదారీ సకల కార్యానుసారీ।

చోపుదారి వాక్యము। బుద్ధివధరాక్ యేమి సెలవిచ్చుచున్నారు స్వామీ కంసమహీపాలా।

కంసుని వాక్యము। ఈ కొలువుకూటంబునకు గురు పురోహిత ప్రధాన సేనానాయక దండనాయక అవసరిక ఘుటిక నిద్దారిక తాంత్రిక చామరిక భటపట గాయకాత్యకిల పరివార వర్గంబుల వారందరున్ను వచ్చియున్నారేమిరా రౌరి చోపుదారీ।

చోపుదారి వాక్యము। మంచిబుద్ధి అందరున్ను వచ్చియున్నారు స్వామీ కంస మహీపాలా।

కంసుని వాక్యము। వజ్రవైడూర్య గోమేధిక పుష్యరాగ మరకత మాణిక్య ఖచితంబైన మదీయ సింహాసనం వెచ్చటయున్నదిరా రౌరి చోపుదారీ।

చోపుదారి వాక్యము। ఇదిగో యిచ్చటనేయున్నది కూర్చోండి స్వామీ కంసభూపాలా।

దరువు - మధ్యమావతిరాగం - ఆది తాళము.

కొలువుశృంగారమైయున్నాడు ♦ కంసావనీంద్రుడు। కొలువు। కలితమణగభట నమితిగడలను ♦ పలుదెరంగులను ప్రస్తుతిచేయగ। [illegible] పాటాలందుకెల్లనూ ♦ నీటూలుగులు ♦ పాటలు పాడుచుండ

[illegible]

[illegible]గాము ♦ అవలీలముగ ప్రత్యర్థులను ♦ [illegible]

[illegible] కొలు! [illegible] క్షత్రియులను జేసరగాము ♦ [illegible]

భద్రుని నింద సేయుచుండు ♦ దుష్టనిర్భంజక రాక్షసాంతకుడు [illegible]

వర భద్రాసనమున! కొలు!

సంధి-వాక్యము! వ! ఇవ్విధంబున సింహాసనాసీనుండై పే[illegible]

దనిగాంచి కంసమహీపాలుండు గుట్లనిట్లనె,

కంసుని వాక్యము - ద్విపద

అంగవంగకళింగ యాంధ్రకర్నాట ♦ బంగాళ నేపాళ బర్బర[illegible]

మాళవకాశ్మీర మగధమళయాళ ♦ మరాళచోళాది భూపతుల్ సన్ను[illegible]

తుగను ♦ మానకనాయాజ్ఞ మన్నించి నిల్చి - కానుకల్ గొనివచ్చి

కాచియున్నారే!

కంసుడు - వచనము

అహా దౌవారిక చోపుదారీ ఛప్పన్నారు దేశంబుల గొప్ప రాజులు నా

చొప్పదప్పక కానుకగప్పంబులు నొప్పజెప్పుచున్నారేమిరా చోపుదారీ!

చోపుదారి వాక్యము

క॥ ధరణీశ్వర తమయాజ్ఞగ |
శిరసావహించి భయముచే సన్నుతిగ |
పరపతుల ఘనమునొసగియు |
నిరతము చెరియుంచగలరు నెయ్యము తోడగ॥

సంధి - వాక్యము

గీ॥ కంసభూపాలు డీరీతి గడుముదమున |
భద్రసింహాసనమునందు జరగుచుండ |
సురమునీంద్రుండు నారదనాము సొంపుమీర |
వనజనాభుని పొగడుచు వచ్చెనటకు॥

నారదుని దర్వు - ఆదితాళము,

శ్రీ రమణీలోలుని [illegible] సింధురవరదా నమో నమో

ఘోరభవాంబుధిదూర శౌరే ♦ శ్రీనారాయణ శౌరే నమో నమో ♦ శ్రీ

మందరధర [illegible] కంసారీ నమో నమో

[illegible]

[illegible]

[illegible] - వాక్యము

కం॥ [illegible] చేట్కాతో ।
[illegible] సురముఖేంద్రుల [illegible] ।
కనుగొని కంసనృపాలుడు ।
వినయంబున [illegible] తెచ్చి [illegible]॥

కంసుని - వాక్యము

గీ॥ వందనంబులివిగో వారిజాసనపుత్ర ।
వందనంబులు దివ్య భవ్యగాత్ర ।
వందనంబులివిగో వరశుభచారిత్ర ।
వందనంబులమౌని బృందమిత్రా॥

కంసు-వ॥ ఇదిగో పదివేల వందనంబులుస్వామీ నారదమునీంద్రా!

నారదుని - వాక్యము

గీ॥ శ్రీసమృద్ధి కార్యసిద్ధి దీర్ఘాయురా ।
రోగ్యసత్సంతాన భాగ్యవృద్ధి ।
వాహనాద్యనేక వైభవాలంకృత ।
దీప్తమెలగుకంస తేజమొప్పా॥

నా-వ॥ సుఖీభవసుఖీభవ దీర్ఘాయుష్మంతుండవై వర్ధిల్లవోయి కంసభూపాల

కంసుని - వాక్యము

ఉ॥ పెన్నిధిగాంచినట్టి బలుపేదవిధంబున మిమ్ము నేమునా ।
కన్నులజూడగంటి కలకాంతతనూభవ బంధుకోటితో ।
మన్నువహించిధన్యతను జెందితిమిమ్మరిట నేగుదేరగా ।
వన్నెగమద్గృహంబు జనుపావనమయ్యె త్రిలోకవందితా॥

కంసుని - వచనము

ఓహో స్వామీ! మీరిప్పుడు మద్గృహంబునకు వేంచేయుటచే మత్పుత్ర మిత్ర కళత్ర పవిత్ర చరిత్రుండనైతి స్వామీ నారదముని మునీంద్రా!

నారదుని - వాక్యము

క॥ నీవంటి సత్కృతి శీలుడు ।
నీవంటి సదాచారిగర్వ నిర్జితవిజయుల్ ।
శ్రీవిభవాలంకృతుడును ।
[illegible] త్రిజగములలోను [illegible]॥

[illegible]

నారద-వ॥ ఓహో రాజా కామితప్రదాతవైయున్న [illegible]
ధర్మతత్వంబుచే నృపవర్యులలో గణనకెక్కిన కంసభూపాలా

కంసుని - వాక్యము

గీ॥ దినమణిప్రభాస దేదీప్యనవరత్న।
ఘటితపీఠమందు గారవంబు।
మీర మీరలిపుడు దీరియాయర్ఘ్యపా।
ద్యాదిపూజగొనుడు సనఘచరితా॥

కంసు-వ॥ ఓహోస్వామి యీయర్ఘ్యపాద్యాదిపూజలు గ్రహించండి స్వామి
నారదమునీంద్రా!

నారద-వాక్య॥ అలాగే గైకొనియున్నాను కంసమహీపాలా,

గీ॥ భవ్యగుణసాంద్ర నీముద్దు భార్యలకును।
పుత్రులకు మిత్రులకు నిజ పౌత్రులకును।
భ్రాతృలకు మంత్రిసామంత బంధువులకు।
భద్రమే భోజకులచంద్ర పార్థివేంద్రా॥

కంసుని దరువు-కాంభోజిరాగము-ఆదితాళము

శతానందతనయా॥వర గతోగ్రభవనిలయా॥నితాంత నియమమహా
వ్రతాభత్కృత ॥ కతంబునను శుభ కరంబుమాకిక॥ శతా॥ సదా కరుణ
యుంచి ॥ సం ॥ ముదాబ్ధి దేలించి ॥ ఉదారి విజయ వ్రతం బొసంగుము
తదేకమతి నీపదంబు వేడెద॥ శతా॥ జగాన యిగుడూరు॥యా ॥ నగారి
మతశౌరి ॥ పగల్ దీరకను దిగుల్ బొందితిని ॥ నిగాయుంచి నాదిగుల్
బాపుమిక॥ శతా॥

కంసు-వ॥ కావున మీరు యిచ్చటికి వచ్చిన కారణంబేమో శెప్పర విను
పించండి స్వామి నారదమహామునీంద్రా!

నారదుని - వాక్యము

ద్విపద

వినవయ్య రాజేంద్ర విశదంబుగాను ॥ యనువొందనొక్క రహ
స్యంబు నేడు ॥ చలమున నిను బట్టి సంహరించుటకు ॥ బలరాముడనగ బ్రో
వ్వవ చెయుండెనున్న ॥ శేషుండు రోహిణి చెంతగర్భమున ॥ శేషతల్పగు
డయిన శ్రీ వల్లభుండు ॥ జోకతో దేవకీ సుమతి గర్భమున ॥ శ్రీకృష్ణ
మూర్తియై తాతనిజన్మించె॥పుట్టినబిడ్డల పురిటింటనీవు॥దిట్టంబుగాపట్టి దెగ
టార్తువనుచు ॥ వసుదేవుడవ్వ దివ్యయుగనకుండ॥నినువంచింపనున్ననివేగ [illegible]
గొనుచు ॥ పొందుగా యాదవపురిచేరి యచట ॥ నందునిసతి [illegible]
[illegible] ॥ ప్రసవించిన యాదవతిపుత్రికను ॥ [illegible]

[illegible]

[illegible] ♦ ఇలలో సయోగులు సనకాదులు ♦ [illegible] బ్రహ్మాదులు వామవిక్రమలు ♦ మంతలో నున్నారు మదిలో నీవు ♦ [illegible] లోని జనము నిశ్చయము।

నారదుని దరువు - ముఖారిరాగము ♦ అటతాళము

వింటివేమయ్యా ♦ భోజాన్వయా। వింటి। వింటివే కృష్ణుడై విష్ణు దేవుడును వాల్గంటి యాదేవకి గర్భమందునబుట్టి ♦ బంటబలుడు బెరింగ నందుని యింటపెరుగుచు నున్నవాడని। వింటి। పుట్టినబిడ్డల పురిటింటిలో నీవు ♦ బట్టిచంపుదువను భయమున ।విలాభావ ♦ గుట్టుగాను యశోద ప్రక్కలో పెట్టివచ్చెను తనకుమారుని। వింటి। మాయకరుయశోద భామ గనినదోగ ♦ మాయనుగొనివచ్చి మగువగల్గినదని ♦ మాయబన్నియు నీకునిచ్చె ♦ సెగవేయుటానితివసుదుదాని। వింటి। శేషాఖ్యమైనట్టి ♦ శ్రీ నాథుతేజమున ♦ పూమసన్నిభదీప్త స్ఫూర్తిచేరోహిణి ♦ దోమవతునకు బలరాముడన సంతోషమున జన్మించియుండుట। విం। పొందుగా యిగ దూరి యందుతెలయునతా ♦ వందవందితుడై యింపొందు శ్రీరాముడు నందనందనుడనగ నెగడియు మంతలోపల నున్నవాడని। వింటివేమయ్యా భోజాన్వయా।

సంధి - వాక్యము

క। అని యివ్విధమున నారద ।
మునినాథుడుబల్కు వాక్యములుకంసుండున్।
వినియు మహాద్భుతముని నిజ ।
మనమున కిన్కాగ్ని నయన మగ్నుండగుచున్।

సంధి-వ। అగ్గలంబు సభవారు బెగ్గడిల యుగ్గబవైరి పీఠంబుడిగ్గ నురి కృపాణపాణియై యిట్లనియె.

కంసుని - వాక్యము

సీ। గొంటుతనమునగోడలిగుట్టుగాను ।
మంతలోనిడి నందుని మగువగనిన ।
ముద్దుసుతదెచ్చి నాకిచ్చి మోసపుచ్చె ।
నట్టి వసుదేవుబడుగును బట్టిచెంతు।

క। భావంబున వసుదేవుని ।
భావింపగరాదునాకు బావయటంచున్।
కీడిగ కొంతరు చెప్పిన ।
[illegible] వినకదింకవాని [illegible]।

సంధి - ద్విపద

ఈరీతి కంసుండు నీర్ష్యాంబు పొంగ ♦ ధీరత్వమున వసుదేవుని బట్టి
డగటార్పబోయిన దేవకీదేవి ♦ తెగడొంది వగబొంది భృగంబులగుచు ♦
వరిబోలు కుచములచే నటరించినట్టి ♦ గుణతరంబగుగోర కొప్పునుప్రీత ♦
వరమునందరముపో తరము కంఠమున ♦ ధరియించు ముత్యాల సందలు
జారి ♦ గుబ్బచన్నగవలపై గుమిసియాడంగ ♦ గొబ్బున నుదుటకుంకుమ
రేఖజార ♦ పైటచెరంగడ జాసినటింప ♦ కాటుకకన్నీరు కాల్వలై పార
కర కంకణంబులు ఘల్లని మ్రోయ ♦ యిరుకరాబ్జంబులు నొసమోడ్చు
కొనుచు ♦ తమయన్న కంసభూపతుని హస్తాంబు ♦ జముబట్టి యిటులాడు
జానకీపతిని ♦ దిరముగా మదినిల్పి దేవకీదేవి ♦ కరమార్తిగల్గిన కంఠమై
పలికె॥

దేవకీదేవి దరువు - మధ్యమావతి - ఆదితాళం

అన్నయ్యా ♦ నామనవివినుమా। అన్నయ్యా। అన్నయ్యవినుము
నావిన్నపమును నీవు ♦ నన్నుగ నాప్రాణపతిని రక్షింపుము। అన్న। జాయక
నీకగు బావమరందిని ♦ డాయ యనుచు తెగవేయగ న్యాయమా।
అన్నయ్యా। యిలను శ్రీ యిగుడూరి నిలయునిసాక్షిగ ♦ నలుగురిలోనన్ను
నగుబాటు సేయకుము। అన్నయ్యా।

క॥ అన్నా కంసనృపాలక ।
మన్నింపుము నీదు బావ ♦ మరదిని కోపా ।
త్పన్నమతివగుచు చంపకు ।
మన్నా తగదన్న ధర్మమా నేయన్నా॥

వ॥ కావున నామాటలంగీకరించి నాప్రాణవల్లభుండయిన వసుదేవునిం
జంపక విడవు అన్నా కంసభూపాలా।

కంసుని - వాక్యము

చ॥ వడతిరోనిన్ను నేను మును పట్టివధించెడు వేళ వీడునా ।
కడవకనడ్డమై నిలచి యిచ్చినమాట దొలంగద్రోచియున్ ।
కొడుకులనందలో విడిచి గొంటుతనంబున మోసపుచ్చె నీ ।
జడుగుసుద్రుంపక విడువ శావ్యమటంచు తలంపవచ్చునే॥

వ॥ కావున ఈ వసుదేవునింజంపక విడవనమ్మా చెల్లెలా దేవకీదేవి

దేవకీదేవి - వాక్యము

మ॥ బలదుర్గోన్నతులై నరాజులు మహాప్రాజ్ఞాత్ములై వారిగా ।
దివి చెల్లెండ్రనునిత్య సంతతుల కృపార్థింప శ్రీయులన్యాయమా ।

[illegible]

...భావమురంది పెంచి వగటా ...భవ్యము నాకు నీ ।
...ఖ్యం కలపోయువారుగ లేరే భావింపకంసాగ్రణీ॥

వ॥ కావున నా విన్నపంబు చిన్నదాయక నీ చిన్నమరందియగు ఈ కూర నవకుమారునిం విడవవన్నా కంసభూపాలా!

కంసుని - కందార్థము

ప్రల్లదుడై మత్సగతుల ♦ మెల్లన కేవల్లె జెగ్గి మృత్యువనాతగ ♦ యెల్లయువగోడు దుష్టుని ♦ చెల్లెలియగనుచు జెప్ప చెల్లునె యమ్మా ♦ నీ మాటలు చెల్లవోయమ్మా ♦ కల్లగాదిక నీని ఖండించివైచెద ♦ నల్లి పనుచు నెంచ కారామక్కృష్ణుల తెల్లముగ తెగటార్చి పిమ్మట గొల్లకుల మును నీరు జేసియు ♦ మెల్లభయములు బాసి రాజ్యము నేలుచుండెద ♦ యిట్టిమాటలు చెల్లునెయమ్మా!

కంసుని - వచనము

కావున నిట్టికట్టడిని దిట్టంబుగా నాకట్టాయుధంబు చేత తలగొట్టి గట్టిగా పూరవాకిటికి గట్టించుచున్నాను. నీవిట్టిపిచ్చిమాటలు విడిచిపెట్టి నీ చెట్టబట్టిన వసుదేవునిపై దొట్టినయాశ కట్టిపెట్టి తొలంగి పోవమ్మా చెల్లెలా దేవకీదేవి.

దేవకీదేవి - కందార్థము

నందుని తనయుడు నాథగు ♦ నంతకుడని యీ విధాత నందనుడును నీ ♦ డెందము గలుగగ బలికెను ♦ పొందుగ నీ మాట నమ్మబోకు కంసన్నా ♦ సందేహ మింతబోకుమా యన్నా ♦ యింకతో యశోదా కుమారుడునింక ♦ నీకు మృత్యువు కాదని లోకులు నవ్వరె ♦ భీకరంబుగ మాడు లోకము లేకమై నిను గల్వజాలవు ♦ ప్రాకటంబుగ నొక్కగొల్లని పాపనికి మదిభయము నొందబోకు కంసన్నా!

దేవకీదేవి - వచనము

కావున కంసాభోజనుండగు నలువకొడుకు పలుకుల కలికిపడి తొడిదంబు ఝడిపించి చెలువుగ నీ మరందితల నరుకదలంచుట తగవగునె అన్నా కంసభూపాలా!

కంసుని - వాక్యము

గీ॥ దేవకీదేవి వినవమ్మ తెలియకిట్లు ।
చెలమై మోల బల్కెదు చాలు చాలు ।
త్రిజగసంచారి యైన యీ దేవమౌని ।
వాక్యము లసత్యములు కారాదు వనజనేత్రి॥

కంసుని - వచనము

కావున యీ సురమునీంద్రుని సుందరవాక్యంబులు [illegible]
కంబుగ్రీవ జరుగుచుండు నింక నీ పురుషుని జరిమార్చక విడువను [illegible]
దేవకీదేవి.

దేవకీదేవి - వాక్యము

సీ॥ కేకేవీరులు ప్రతివీరులపైన జనకోజయింపరో జగతియందు ।
నీరసంశ్రిత్రియసిరితివరా మదిని కృష్టతజెందితురదినోంట ।
బూనిరో ధర్మంబుపోనడంచిరో శూరతనీకును జూపుటకును।
తగినచోటులు లేవ తగవాడ లేర నీకు జగంబులందు॥

గీ॥ మహోగ్రపాపంబులు నొగిఘటించి ।
మాయచేసిన బ్రతుకును ద్రుంగునటుల ।
చేయబూనితివిపుడేమి సేయుదాన ।
భోజకులపాంసన రాజా తేజ హంసా ।

కంసునిదర్వు - నాటరాగం - రూపక తాళం

తదనాదుమనమ్మ నీసుదుపుశిల్లసువిడిచి తోడిబడక నావలసులోలగి
పోవమ్మా ♦ ఝుండియకసు ఘడియలో ఖడిదయడిదముసయిాజదుగువను
దేవుని వుదమిజదకూల్తుగా॥ తద॥ బాసయిచ్చియు చాలమోసమును
గావించు దోసకారినిబట్టిదాలగకను ద్రుంతు॥ తద॥ వదరకనుయిగుడారి
వద్యాతుడదద్దమై ♦ వతలకనువచ్చినను వధియింతు వేనిగా॥ తదనా॥

దేవకీదేవి - వాక్యము

ద్విపద

వినవన్న కంసభూ విభువరాధీశ ♦ వినుపింతునీకునే విశదంబుగాను
నీతోడబుట్టిన నాలతమసన్న ♦ నీతిరుదుఃఖాబ్ధి నెలద్రోచెదవు ♦ పరిచేర్వ
వన్నవా దాపునీవన్న ♦ పరులోనరించెదు పాపంబు లెల్ల ♦ బాపిహితాశ్రిత
బంధుజాలంబు ♦ ప్రాపునీరంగ సత్ప్రమతిబ్రోవ ♦ నోర్పుదునీవని నాగి
కాంతపులను ♦ రాపికతోనమ్మి యున్నచోనేదు ♦ పయియునీతియు లేక
ధర్మంబుగనక ♦ రయమునసీవారల త్రుంపనెంచ ♦ నిన్నెనుగావనసేర్పు
వారెవరు ♦ నన్నుకాఖలభూప సత్యకల్యాణ - నన్ను జాడుము వేగ
నాప్రాణపతిని ♦ మన్నించి విడువుము మాయన్న వినుము ♦ నన్నుగా
యుగుడూరు వద్యాతుడైన ♦ నన్నగళయుసుని పాపంబులావ ♦ కొంపున
నీవను దేవునిగాబట్టి ♦ చంకవద్దన్న రాజా సత్యసంధన్న॥

[illegible]

[illegible]

దరువు - శంకరాభరణరాగము - ఆదితాళము

దేవ। నీకు నెంతవలెనన్నా యీ పాతకాత్ముడా నను దేవుని
తలచినాదోషము నీకు చాలగల్గును। చంద।

కంసు। భామరో వినవమ్మ బాలయిచ్చి పోదునన్న ♦
మోసగించి చెప్పితివే దోసమేమమ్మా। భాను।

దేవ। పావనుడ దయగుచున్నా బ్రతుకనీయ గాదుగాని నను ♦
దేవుడే మోసమును గావించునన్నా। చంద।

కంసు। పుట్టినబిడ్డల నెల్ల పట్టి త్రుంచవని చెప్పి గుట్టుగాను ♦
మతుని దాచి పెట్టగలవమ్మా। భాను।

దేవ। దాచి పెట్ట సుతుడు లేడు నానోచిన నా నోముఫలము
నీచమైన గర్భమూనా నెలతపుట్టెనో। చంద।

కంసు। ఎనిమిదవ చూలునందు యేశిశువు గంటివమ్మా నన
జాణి నాతో దాచక వినిపింపవమ్మా। భాను।

దేవ। అష్టమగర్భమునందు నాడ చిన్నదానిగంటి సృష్టిలో పులా
నన్నగడు కాయవలెనన్నా। చంద।

కంసు। యింత మోసకారివమ్మ యిగుడూరిలో నెలయునీ కా
ంతుడు కృష్ణుడై నీకు కలుగలేదమ్మా। భాను।

దేవకీదేవి వాక్యము

క. నందుని ప్రియపుత్రుని నా
నందనుడని నుడువ నీకు న్యాయంబగునా
యెందైన పరులపిల్లల
పొందుగ తమపిల్లలనగ బోలునె చెపుమా।

వ. కావున శ్రీకృష్ణుండు మదీయ పుత్రుండని పలుకరాదు పలుక
వలదన్నా కంసమహీపాలా।

కంసుని వాక్యము యతిప్రాసయుతి,

ఉ, మందరశైలధారియు సమంతసురారివిదారి శౌరి గో।
విందుడు మీ కుమారు డరవింద దళేక్షణ పొంకనేలబల్కె।
మందులమిమ్ము బట్టి యీమ మందిరమందున త్రొంగదేసినా।
డెందము లోకశంకము కడిందిచలంబు చాలంగియుండెదన్।

వ। కావున నా కరఖడ్గంబున మీ యిరువుర శిరంబులు తెగనరికి
కీలాలంబున నంటైచి పరమసుఖానంద కందళిత హృదయారవిందుండనై
యుండెదనమ్మా చెల్లెలా దేవకీదేవి।

[illegible]

అన్న వినుము నాదు విన్నపం బొక్కటి । తమ్ము [illegible]
నీదు । బావమరది చంప న్యాయ్యంబుగాదన్న । నిరుపమాన్న [illegible]
మమునీతరుణు జాడుమన్నా । పోడిమిలోడ సీలోదబట్టి [illegible] । [illegible]
వన్నిటు గోడాడ జేసిన । మూడులోకములందు నిరుకొందాయడు [illegible]
దటంచును । కీడుగల్గును సంతతము సత్కీర్తులకు పాడాదువన్నా ।
వేడుకొన్నా ।

వ. కావున నన్ను వధియించినా వధియింతువుగాని నీ [illegible] మరిందియగు నా ప్రాణవల్లభుని వధియింపక విడువవన్నా కంసమహీపాలా.

కంసుని గీతార్థము

మగలమీది ప్రేమ మగువలకెల్లను । తగిలియుండునంద్రు తథ్యము గాను । తల్లిదండ్రు లన్నదమ్ముల మొదనట్టు । లుండదనెడుమాట । ఖండితంబు । జేసితిరమ్మ కంటకంబు । ఖండేందుధరుడు మీయందు తేరిన గాని । బెండుపడక నీ పెంపొందు శిరములు । ఖండనంబులు జేసి ఈ భూమండలంబున పారవైచియు । దండధర పురమందు కాపురముండ జేసెద గండలొత్రా । ఖండితంబుగా ।

వ. కావున నిదిగో నా కృపాణ తూణీర బాణంబుల మీ వధూవరుల ప్రాణంబులు క్షీణంబులుగావింపుచున్నాను చూడవమ్మా చెల్లెలా దేవకీదేవీ ।

దేవకీదేవి వాక్యము

గీ॥ బాగ్గులకు కల్పతరువుల బోడిచినటుల
వరులవాక్యంబులకు మతిభయము జెంది
చెల్లెలిని బావమరదిని క్షితితలమున
ప్రాణిమ్పంచెడు వారలెంద్రైనగలరే ।

వ. కావున భవదీయ శూరత్వంబు ప్రతివీరులపై జూపుట కర్తవ్యంబుగాని బావమరందినయిం జూపుట భావ్యంబుగాదన్నా కంస మహీపాలా.

కంసుని వాక్యము

క. మగువా భగినివి నీవా ।
తగదా యిటులాడనేతి తగనదుగవ నా
పగదాయువిగాదా నిను
తెగజూడక విడవజాలము తిరము తెరవా ।

వ. ఓహో! చంపకగంధీ నీతుల పరివాక్యంబులను సహింపనోప నింకనీలింపులు గుంపులుగొని చెలింప తెంపున దంపతుల దిమ్ము చంపుచున్నాను చూడవమ్మా చెల్లెలా దేవకీదేవి.

సంధి - వాక్యము

చ॥ అనుచు కృపాణపాణియై యబ్జభవాండములార్వ కంసుడున్ ।
తనదు మరంది చెల్లెలను దుగ్రమహోగ్రహవిగ్రహాకృతిన్ ।
దునుమగ దంగగాంచి వరతోయజసంభవ పుత్రుడయ్యెడన్ ।
జనపతికడ్డమై నిలచి చారుకరాబ్జము పట్టియిట్లనెన్॥

నారదుని దరువు - నీలాంబరి - అటతాళము

1. చంపవలదు కంసభూపా ♦ యీ ♦ దంపతులను విడువు
ధర్మకలాపా॥ చంపవలదు॥
2. తెంపునవీరి వధియింప ♦ నీ ♦ పెంపు సొంపును చెడుపృథివి
నూహింపా॥ చంపవలదు॥
3. బావమరది వీడునీకు ♦ మది ♦ భావింప చెల్లెలు
యీపద్మాక్షి చూడు॥ చంపవలదు॥
4. నీవంటి భుజబలోన్నతుడు ♦ లేడూ ♦ బోవచ్చు వైరుల
పోరిగొనవేడూ॥ చంపవలదు॥
5. అంతమా యిగుడూరీశ్వరుడు ♦ నీకు ♦ పొందుగా వైరియై
పుట్టియున్నాడు॥ చంపవలదు॥
6. మందలోపల నున్నవాడు ♦ నంద ♦ నందనుడనుఖ్యాతి
పొందియున్నాడు॥ చంపవలదు॥

వ. కావున నిన్ను వధియింప నూహింపుచున్న శ్రీకృష్ణుని జయించి జయంబు సంపాదింపు నింక నీ దంపతులం జంపక విడవవోయి కంస మహీపాలా!

కంసుని - వాక్యము

క॥ ఇమ్ముగ వ గర్భజనితుల ।
నిమ్ముగ వధియింపుమనుచు న్యాయము నరుతా ।
నమ్మకము బట్టజెప్పియు ।
నెమ్మది మోసము దలంచి నిజమతుడా చెన్ ।

వ. అటువంటి నమ్మకద్రోహియైన నీపను దేవునిగా జంపక యెట్లు విడుతునయ్యా స్వామీ నారదమునీంద్రా!

నారదుని - వాక్యము

క॥ మోసము చేసిరటంచును ।
భాసురముగ మదితలంచి భగినిన్మరదిన్ ।
నీకునహ్యంచిన పిమ్మట ।
గాసిపహించెదవునీవు కంసనృపాలా॥

వ. కావున నామాట లంగీకరించి వీరిని విడవవోయి కంసభూపాలా,

కంసుని దరువు - మధ్యమావతి - ఆటతాళము

1. విడువనన్యాయకులచంద్రా ♦ సద్గుణసాంద్రా॥ విడు॥
1. విడువవిడనాకఘడియలో వీరిని ♦ బుడమిబడనేనడచెతవిడువిడు॥ విడు॥
3 భావమరదియని భావింపకవను ♦ దేవునికంతము తెగనరికెదనే॥ విడు॥
4. భగినియనకనీమగునిశిరంబును ♦ గగనతలములకు నెగరఁజేసెదను॥ విడు॥
5. వాణీశాదులువచ్చినవిడువ కృ ♦ పాణమునగళప్రాణులఁజేయఁగ॥ విడు॥
6. ధారుణిలోనుగుదూరుకేలురఘు ♦ వీరునిదావునఁజేరినవిడువను॥ విడు॥

నారదుని - వాక్యము

ఉ॥ చావమరిందినెంచి మునుపంక్తిముఖుడెంతకాలమీ।
భూవలయంబునన్ బ్రదికె పుత్రహితాశ్రితబంధుకోటితో।
యేవిభవంబులన్ వడసె నేమిసుఖస్థితులందునీగడున్ ।
కేవలమూర్ఖుడంచు నపకీర్తునచే మ్మతినెంచదేనృపా॥

సంధి - వాక్యము

క॥ అని యివ్విధమున బల్కఁగ ।
వనజాసుతునిమధుర వాక్యంబులకున్ ।
తనమది రోషంబుడిగియు ।
మునినాథునిగాంచికంస భూవిభుడనియెన్॥

కంసుని - వాక్యము

క॥ చతురాస్య పుత్రమీయను ।
మతిగైకొనిరోషమెల్ల మానియునీశం ।
సతులను బంధగవిడిచితి ।
నతకల్మషధుర్య సుకృతగణ్యాస్థయిర్యా॥

వ కావున నింక బలరామకృష్ణులసంహరించుటకు ప్రయత్నము
గావించుచున్నానుస్వామీ నారదమునీంద్రా।

నారదుని-వాక్యము॥ చాలా సంతోషంబాయె నింక నేను పోయివచ్చె
దన్నాను కంసమహీపాలా।

కంసుని-వాక్యము॥ మంచిది అలాగేపోయిరండిస్వామీ నారదమునీంద్రా.

సంధి - వాక్యము

క॥ ఆ వేళను వసుదేవుడు ।
కేవలసద్భక్తి దేవకీసతియుం దగన్ ।
దై వచ్చి నిలమ్రొక్కెను ।
దేవమునీంద్రునకు శతధృతి తనయునకున్ ।

దేవకీదేవి వసుదేవుల దరువు

హిందూస్తాని కాఫిరాగం - ఆటతాళము

1. వందనాము మౌనిచంద్రా ♦ వరగుణసాంద్రా ♦ యిందూ మీరేతెర
మేము యెంతిపుణ్యులమో॥ వంద॥
2. త్రిభువనసంచార తపోవిభలంకారా ♦ శుభములు చేకొంటి
మయ్యా మునివర్యా॥ వంద॥
3. కంసవిభునిచేత చావుగల్గకుండాను ♦ హంసవాహనాత్మజా
మమ్మాదరించితిరీ॥ వంద॥
4. ధరణిలో యిగుడూరు నేలు దశరథసుతుని ♦ కరుణచేత మిమ్ము
జూడగల్గెను మాకు॥ వంద॥

గీ॥ తాపసోత్తంసభవదీయ దర్శనమున ।
భోజకులపాంసుడగు కంసభూవరేణ్యు ।
వలనఘటించుమృత్యువు దవిలి మేము ।
బ్రతుకగంటిమి యేమి మాభాగ్యమహిమా॥

వ. కావున తావకదర్శనఫలంబు శుభకరంబులని బుధజనంబు లాడువాక్యంబు లబద్ధంబానే మహాత్మా!

నారదుని - కందార్థము

దశమాస్యంబున గంసుని ♦ శిక్షింపదలంచి భువిని చెలువొప్పారన్ ♦ సాక్షాద్విష్ణుండుదు మీ ♦ కుక్షిం జన్మించెకంది కుందాగానేలా ♦ నీమది భయమందగనేలా ♦ బృందారకులు ధరయందు యాదవులన ♦ ముందే జన్మించిరి సందేహమును లేదు॥ ఇందుశేఖరవంద్యుడౌ గోవిందుడింతదు దెంచి వేగమె ♦ మందగమనిద్భంచి సౌఖ్యానందమున దేలించు మిమ్ము మది ♦ కుందాగానేలా॥

వ. కావున మీమనంబున ఘనంబుగా భయంబువిడచి యుండుడీ దేవకీ వసుదేవులారా!

దేవకీ వసుదేవుల - కందార్థము

మునివరవంద్య యశోదలు ♦ ఘనుకొని పోషింపవృద్ధి బొందియు బాలేజననీజనకులటంచును ♦ మనమునదలపోసి మమ్ము ♦ మరచెను కోరీ॥

మముజూడరా ♦ దరయనొకసారి। గురుతరమునముద్ధరింపుకనిప్రేమతో కరమార్థిపోషింపగా నోచనయితిమి ♦ దురితచిత్తుడు కంసధరణీపతుడు నిర్దయుడగుచు నీగతివరగ మా పిల్లలనుమారుచు ♦ పాయకెరవులుచేసె మమ్ము। మరచెనొకారి।

వ. కావున మాచిన్నితనూభవుండగు కన్నునికనుగొనుభాగ్యము మాకెన్నడు గలుగునుస్వామీ నారదమహామునీంద్రా!

నారదుని - వాక్యము

గీ। కొద్దిదినములలోపల గోపసుతుల।
ప్రావుగాకూడి యీమధురాపురంబు।
చేరవచ్చియుకంసుని చీల్చిగూల్చి।
మిమ్మురక్షింపగలడు మోదమ్మునిరా।

వ. గావున యింక నేనుపోయివచ్చెదను దేవకీవసుదేవులారా!

దేవకీవసుదేవుల-వాక్యము। మంచిబుద్ధి మామీద చాలాదయ యుంచి పోయిరావలయుస్వామి నారదమహామునీంద్రా!

సంధి - వాక్యము

క। అపుడు నారదమౌనియు।
తప్పకసురపురముచేరి తదనంతరమున్।
దప్పరముగ కంసుండును।
మువ్వురికోపంబువ్యాదయు మునకెనగొనగన్।

వ. దేవకీవసుదేవుల లోహపాశబద్ధులం గావించి భటులంగాంచి యిట్లనియె.

కంసుని - వాక్యము

గీ। మోసదనమువయిచ్చిన బాసదప్పి।
కొడుకులను దాచిపెట్టిరి గుట్టుగాను।
పట్టివీరిని కారాగృహంబునందు।
బద్రోయుదునాయాజ్ఞ విడవకుండా।

గావున యీదేవకీవసుదేవులనుబట్టి లోహపాశబద్ధులంగావించితి నింకవీరి కారాగృహానిబద్ధులం గావించండోయి భటులారా!

భటుల-వాక్యము। వ। మంచిబుద్ధి అలాగే గావించెదముస్వామీ కంసమహీపాలా!

సంధి - వాక్యము

క। కారాగృహమునయందియు।
వారక దేవకియుమతియు వసుదేవుండున్।

ఘోరంబుగ నిజమనముల ।
వీరతవిడనాడిచాల విలపించిరోగిగ ।

దేవకీవసుదేవుల దరువు - భయిరవి - అటతాళము

యెంతపాపముజేసి యీజన్మమెత్తితిమో ♦ యేమిసేతుముదైవమా ♦
1. వింతామతోడయీ పాపికంసుడుమమ్ము నింతటయిటుచేసెనే। యెం।
2. బంధురంబుగలోహపాశబద్ధులజేసి ♦ బంధికానలోయుంచెనే। యెంత।
3. వెన్నుడునిటవచ్చి వీనివధించి మ ♦ మ్మెన్నడువిడిపించునో। యెంత।
4. తొలిజన్మములనిట్లుతొలగక నెవరికి ♦ కలుగచేసితిమోమేము। యెంత।
5. ధరణిలోయిగుడూరు ధామశ్రీరఘురామా - కరుణతోరక్షించరా ।

సీ। కలుషాత్ముడైన యీ కంసభూపాలుండు
కరుణయించుకలేక కఠినుడగుచు
లోహపాశములచే సాహసంబునగట్టి
భూరికారాగృహంబుననుయుంచె
వెన్నుడెన్నడువచ్చి వీనివధించునో మా
దుఃఖమెన్నడు మాయునోక్క-
పూర్వమందేనతి పురుషులకిరీతి
గావించియుంటిమో కావరమున

గీ। గలిగమాకిట్టికష్టమీ కాలమునకు
నెటులబ్రోచెదువోమమ్ము నెరుగరాదు
ధరనుయిగుడూరుధామ సౌందర్యకామ
రమ్యగుణసాంద్ర పట్టాభిరామచంద్రా।

సంధి - వాక్యము

క। అంతట కంసనృపాలుడు ।
వంతంబునువిడక కృష్ణబలభద్రుల తా ।
మంతనమున వధియింపగ ।
చింతించియుచోపుదారి జీరియుపలికెగ।

కంసుని-వాక్యము। వ। అరా రోరిచోపుదారి నీవతిశీఘ్రంబునం బోయి మదీయమల్లురగు చాణూరముష్టికులను యీ సభాస్థానంబునకు పిలుచుకరారా చోపుదారీ!

చోపుధారి-వాక్యము। వ। మహాప్రభో తమయాజ్ఞానుసారంబుగా నటులనే బిలుచుకొని వచ్చుచున్నానుస్వామి కంసభూపాలా!

చాణూరముష్టికుల దరువు - నాటరాగం - ఆదితాళం

1. చాణూరముష్టికులు చనుదెంచిరపుడు ♦ రాణించు తమ
పరాక్రమము తెన్నుచునూ॥ చాణూర॥
2. గరుడగంధర్వఖేచర పన్నగాసురల్ పరుదేర రణములో
బరిమార్తు మనుచూ॥ చాణూర॥
3. స్ఫుటగోటిరత్న సంఘటితహారప్రభా ♦ పటలంబుర్వి
దిక్తటములను పొరయ॥ చాణూర॥
4. పట్టుచల్లడముపై విట్టలంబుగ తాళి ♦ పట్టులను గట్టిగను
గట్టిదిట్టముగా॥ చాణూర॥
5. యిలలో నయ్యగుడూరు నిలయుడౌ రాఘవుని ♦ పలువిధంబుల మదిని
చులక చేయుచునూ॥ చాణూర॥

సంధి-వాక్యము॥ వ॥ ఇట్లువచ్చి కంసభూపాలునింగాంచి చాణూర
ముష్టికులిటులనిరి.

చాణూరముష్టికుల - వాక్యము

క॥ దండము నృపకులచంద్రా ।
దండము రిపుగజమృగేంద్ర ధైర్యగిరీంద్రా ।
దండము దీప్తదివేంద్రా ।
దండము కంసావనీంద్ర ధరదేవేంద్రా॥

వ॥ భోజవంశపయః పారావార రాకాసుధాకరా బంధురవిద్వేష
గంధసింధుర గర్వాపహార కంఠీరవా సకలమణిమయా వజ్రసంఘ
సంఘటిత మకుటకటకహార కేయూరభూషా విశేషాభివేషా నీపాదం
బులకిదే పదివేలువందనంబులు స్వామీ కంసమహీపాలా!

కంసుని - వాక్యము

గీ॥ రండిఘనులార తేజమార్తాండులార ।
భుజబలసమగ్రులార సత్ప్రాజ్ఞులార ।
మేరునగధీరులార గంభీరులార ।
మహితసంగర జయభీమ మల్లులారా॥

వ॥ ఓహో చాణూరముష్టికనామధేయ ప్రఖ్యాతభటశేఖరులారా!
మీరీదివ్యపీఠంబులయందు గూర్చుండోయి వీరవర్యులారా!

చాణూరముష్టికుల-వాక్యము॥ అహో తమయిష్టప్రకారము కూర్చుని
యున్నవార మిచ్చటికి జెచ్చెర మమ్ముబిలువనంపుట కేమి కారణంబో
సెలవొసంగుము కంసభూపాలా!

కంసుని దరువు - తోడిరాగం - ఆదితాళము

వినుడిమల్లులారా దెల్పెదా ♦ మనమలరగాను ♦ వినుడీమల్లులార మీరు

1. విశ్వమునను నొక్క చిత్రము ♦ ఘనతమీరనివుడు పుట్టెవినరో నో
మీరలిదియు। వినుడి।
2. అంతముగను రామకృష్ణులనట తనులమేపుకొనుచు ♦ బృందార
వనములోన గోపవందులతో నుందురట। వినుడి।
3. వారలిద్దరునన్నుబట్టి వసుధకూల్తుమనుచుచాల ♦ పౌరుషంబులాడు
కొనుచు ప్రథలుచున్న వారలట। వినుడి।
4. ధరణిలో యిక దూరనేలిన హరిహరాదులడ్డమైన ♦ దురమునందు
నన్నుగెల్వ తరమె వారలకును చెపుడీ। వినుడి।

కంసుని - వచనము

ఓహో చాణూరముష్టికులారా! ఈ భూలోకంబున సుందరంబైన నొక్క బృందావనంబున్నదట తద్వనంబులోన మదీయమరందియగు వసుదేవునకు నిజనందనులై రామకృష్ణులనగ వర్ధిల్లుచూ బల్లిదులైన గొల్ల పిల్లవాండ్రెదుట వారలు నన్ను వధియించి లోకంబుల బాధలుమాన్పెద మని పౌరుషంబులు పల్కుచుందురట నేను లోకంబులకు కంటకుండనట ఈ వింతలు మంతనంబున మీరెచ్చటను వినియుండలేదుగా బఱ్ఱెం గొఱ్ఱెల పాలమ్ముకొను వెఱ్ఱిగొల్లలకుఱ్ఱలు నన్ను వధియించుట మున్ను పాలును జుఱ్ఱుజుఱ్ఱున జుఱ్ఱుకొని కారెనుపోతులవలె కానలతిరుగుచు విఱవీగుచు దావానలంబుచొచ్చు శలభంబులవలె మృత్యుదేవత లేదు రేగు రోగులవలె నా బలంబుచలంబు ధైర్య స్థైర్య చాతుర్యంబులు తెలియక ఈ లీలతూలనాడెదరేమా యిది చూడచిత్రంబయ్యె నన్నెదు రించి పోరుటకు సురాసుర గరుడ గంధర్వ కిన్నరకింపురుష సిద్ధవిద్యాధర తుషితభాస్వరులును పూర్వగీర్వాణులును పద్మాక్ష పద్మగర్భ భావజారి మొదలగు వారంతయు యేకమై మూకలుగాని యుద్ధంబునకు సిద్ధంబుగా నన్నెదురై వచ్చినను జయంబుగాని పోవజాలకుందురు ఈ పిచ్చిగొల్లలా నన్ను జయించుట భటాల్లారా!

చాణూరముష్టికుల దరువు - శ్రీరాగము - చాపుతాళము

ఎంతచిత్రమురా - ఈమాటవినగను। ఎంత।

1. మంతానమునకుచాలా ♦ వింతలయ్యె వెంచిచూడ। ఎంత।

2 గొల్లలే భూపతులకూ శ్చిదనఘా వృత - వల్లభులబ్రతుకు తెల్ల
తెల్లముగ జేస్యము మ్యో! ॥మెంత॥

3. ధారుణీయుగుడూరి ధాముడువచ్చినను ॥ ఘోరారణమందుబట్టి
కూల్తుమారా గొల్లలనూ॥ ॥మెంత॥

సీ॥ ఉర్వీశ యీవాక్య ముల్లంబునందున
నాశ్చర్యమంచును యనగరాదె
ఘోరశార్దూలములో గుంటనక్కలచేత
వధియింపబడెనను వరుసగాదె
యుగ్రాటవస్థలియుండెడు మృగరాజులు
కరిచేతబడెనను కరణిగాదె
మత్తమాతంగంబు మహిఘునకంబుచే
బరిమార్పబడెనను పగిదిగాదె
గీ॥ రామకృష్ణులు మిముబట్టి రణమునందు
నిపుడె జంపెదరనుమాట వింతగాదె
కదుపులనుగాయు గొల్లలే కదనమందు
నరపతుల గూల్తుననుటయు నవ్వుగాదె॥

చాణూరముష్టికుల - వచనము

భూపాలా మీపల్కులు మదీయశ్రోత్రంబులకు చిత్రంబునయ్యె కొండలతో దండిదాకొండొడ్డి దిట్టతనంబుతో పొట్టేండ్లుపోరునే భూవల్లభులతో గొల్లలు మల్లయుద్ధంబునకుల్లసిల్లి బలువంజాలుదురే పటుతరంబుగా కుటిలులగు రామకృష్ణులు భీమసంగ్రామంబునకు నేమంబుమాని మీమీదికి తెంచుట నిక్కవంబేని గ్రక్కున మమ్ములనుబంపుము ఘడియలో యాయదవినిజేరి బుడతగొల్లలయిబసి పుడమిగడగదవడక నుడుపులుఝడిసి బెడిదంబుగా ధడధడయని పుడమిపైబడి యాఖండల వేదండతుండా దండోపమాన మద్భుజాదండమండిత గదాదండంబులచే వారి కండలు కడికండలుగా జేసి గుండియలు పిండిపిండిగా గావించి గండడంచి తుండిగా ప్రేతతండంబులకు విందుగలొనర్చి గంధధరువంతనుండచేయుచున్నాము ఖండితంబుగా సెలవొసంగుము కంసమహీపాలా!

కంసుని - వాక్యము

వ॥ చాణూరముష్టికమల్లులారా మీపల్కులువిని నాయుల్లంబున యుల్లాసంబుల్లసిల్లె నయినను సులభోపాయంబుగ ధనుర్యాగంబు గను గొనుమిషచే బలరామకృష్ణుల నిందురావింపుదును పిమ్మట మీచేత

ఘంబులుదీర వారలతోధీరులై ఘోర సంగ్రామంబుగావించి యాధీరు లను వదలింబుగావధియించి నామది ముదమొదవ జేయుదురుగాని యిప్పటి కిప్పుడియాని నాయుత్సవము చొప్పుదప్పక గొప్పగావించి యిప్పురంబులోన కిప్పుడే దెప్పరంబునబోయి మెప్పుగా యీచతుర్ధశినాడు పశుపతికర్పి తంబుగా ధనుర్యాగంబు చేయుచున్నామనియు నాటిదినంబున మేటిగా మల్లయుద్ధంబుజరుగునని యు ప్రజలకుదెలిపి రోమంబులుగల్పించి యావ న్మంది యుద్ధంబునకు సన్నద్ధులైయుండులాగున జేయుడీ భటులారా!

చాణూరముష్టికుల-వాక్యము। వ॥ చిత్తమటులనే చేయుచున్నాము స్వామి కంసమహీపాలా!

సంధి - వాక్యము

వ॥ యివ్విధంబున కంసుండు వారల కనుజ్ఞ యొసంగి తర్వాత సకల జనంబుల యిండ్లకనిపి చోపుదారింగాంచి యిట్లనియె.

కంసుని - వాక్యము

వ॥ ఓహో యోరి చోపుదారి నీవతి శీఘ్రముగనన్ బోయి మదీయ మిత్రుండగు నక్రూరుని సభాస్థానంబునకుం పిలుచుకొని రారారోరి చోపుదారీ!

చోపుదారి-వాక్యము। వ॥ ఆహా అటులనే పిలుచుకొని వచ్చు చున్నానుస్వామి కంసభూపాలా!

సంధి - వాక్యము

క॥ ఇటువలెజని చోపుదారియు ।
పటుతరముగ దెల్పినియు బహు వేడుకతో ।
దిటముగ నక్రూరుండును ।
తటుకునసభ జేరవచ్చె ధైర్యము మీరన్ ।

అక్రూరుని దరువు ♦ రేగుప్తిరాగం - ఆదితాళము.

అక్రూరు డిదిగో వెడలేనప్పుడూ ♦ కంసునిసభకూ। అక్రూరు।

1. అక్రూరుడు నిర్మలుండని భూ ♦ చక్రజనులంతా సన్నుతి జేయగ। అ।
2. భూరిమాణిక్యహారములును-పతకంబునందు ♦ జార వేడుకలూరగాను చారుమకుట కేయూరము లొరయు న ♦ పార భూషణాంబరములు దాల్చియు। అక్రూర।
3. కోరిమిత్రులు వెంటనడువ ♦ మరిమరి ప్రజలు ♦ మూరానుందారు డనిపొడుగా ♦ ధారుణిలో యిగుడూతుఖానుని ♦ శ్రీ రఘురాముని సారెకు తలచుచు। అక్రూరు।

అక్రూరుని ♦ వచనము

ఇంద్రద్విపేంద్రాభయపాంద్రా రిపుతమఃకాండచండ మార్తాండ సమానతేజా మేరుభూధర ధైర్యాభవదీయ పుండరీకంబున కిదె దండ ప్రమాణంబు లాచరించెదను కంసమహీపాలా!

కంసుని - వాక్యము

క॥ రమ్మా యక్రూరాయిటు।
రమ్మా సుజనాళిమిత్ర రంజితగాత్రా।
రమ్మా యిటుగూర్చుండుమా।
యిమ్మహినినుబోలునట్టి యిష్టుడుగలడే॥

వ॥ మిత్రోత్తమా చిత్తజాని తత్తరింపజేయు నీయుత్తమాంగంబులు దర్శింపగానే నాచిత్తంబున సంతోషాయత్తంబు హత్తుకొనియె గాన నీ వీ సభాంతరమున మదీయచెంతనున్న వంతుకెక్కిన మణిమయ స్థగితంబైన పీఠంబున నాసీనుండవుగమ్ము యక్రూరా!

అక్రూరుని వచనము.

కంసమహేంద్రా నీ యాజ్ఞానుసారంబుగా నటులనే యాసీనుండనయితి మన్ననతో నన్నీసభాస్థానంబునకు పిలిపించుటకు కారణమేమో తెలుపొనంగుమా భోజవంశరాజా యాశ్రిత జనకల్పభోజా

కంసుని దరువు - తెగడరాగం - అటతాళము

నన్నాతచరిత విన్నవించెదనాదు ♦ విన్నాణమును వినుమా

1. నన్నాగనినుబోలూ బంధువ్రాశిలలోనా ♦ యున్నాడెయొండైన ♦ రోచాన జేయగా॥ నన్నాత॥
2. కావరమతిలోక కంటకుడనినన్ను ♦ తీవిగావధియింపగా ♦ భావింప దేవకీ దేవిగర్భమునందు ♦ భావజజనకుడు ప్రభవించినాడట॥ న॥
3. నందనందనుడని నరులుపొగడగగోప ♦ నందనులగూడి సుందరమైన యాబృందావనంబున ♦ పొందుగ తావృద్ధిబొందుచున్నాడట॥ నన్నా॥
4. సలలితముగ తాని సైనగరాదింక ♦ చలమూన తెగటార్ప ♦ ఇలలోనా ఇగుడూరి నిలయుడై తెలసిన ♦ బలరామకృష్ణుల బహువేగ నిటుదెమ్ము॥

వ అక్రూరా యీ భూలోకమున పోలించిచూడ నీవంటిమిత్రుండెన్నటికైనను నాకుగల్గునే గాన నేను ధన్యుండనైతి నిన్ను పిలుపించుటకు కారణమువినుము, సుందరబృందావనమున నానకిదుందుభి నందనులగు శ్రీకృష్ణుండును బలరాముండును గొల్లకులమున వృద్ధిపొందుచు నామరణోపాయములు వెతకుచున్నారట వారలవ్వరనగా మునలు నాకు తెలిచి నరసిజనాభుని వేడుకొనిన నావరమపురుషుండు కృష్ణుండై జన్మించి

యున్నవాడు గావున నీవు గోపకులచేత నరులుగాని ధనుర్యాగము జూడ రండని వారలందరోడ్కొనిరమ్ము యటులదెచ్చినట్లయితే,

సీ॥ కొమ్ములచేమహా గొండలగాదవ్వను
భండనమునగూల్చు దండధరుని
బ్రహ్మాండమునునైన బట్టిబ్రద్దలుచేయు
దిగ్గజంబులనైన ద్రెళ్ళజేయు
మృగరాజునైనను మృతినొందచేయును
పులితిండములబట్టి పొలియజేయు
నట్టివేదండంబు నస్మద్గృహంబున నుద్దండ
ముగనొక్క టున్నదయ్యా
గీ॥ వరగబలరామకృష్ణుల బట్టితెచ్చి
యిచ్చితేనియువారల యీక్షణంబె
నళియద్రొక్కియుచంపును చలమువీర
గానవేగంబెనీవును కదలుమయ్యా॥

వ॥ కావున వారల సంహరించుటకు గజంబుచేతగాదేని బలపరా క్రమవంతులైన చాణూరముష్టికులు రామకృష్ణుల నష్టప్రాణులగావించి నామదకిష్టంబు గల్గజేయుదురు ఇప్పుని తప్పక నేయుమా మిత్రశేఖరా!

అక్రూరుని దర్వు - ముఖారిరాగం - అటతాళము

యేలా భూమిపాలా ♦ యిటులాడగా॥ యేలా॥

1, యేలా భూపాలా యీలీలబల్కగ ♦ పసిబాలురపైనింత పగబూన వలదయ్యా యేలా॥

2, పసిబాలురనుదెచ్చి పట్టివధించిన ♦ రళికులయిన మహా రాజులు మెత్తురా॥ యేలా॥

3, చెల్లెలిసుతులు మేనల్లురనకనీదు ♦ యుల్లామునలో ద్రుంప నూహించచెల్లునే॥ యేలా॥

4, వసుధలో యిగుడూరు వాసుడౌ రాముడు ♦ వసుదేవసుతుడని వదలక నమ్మము॥ యేలా॥

సంవాదము - సీసపద్యము

కం॥ పసిబాలురగువారి పాటించిబ్రోవక పంతంబు బూనుటపౌరుషంబె।
క॥ పసిబాలకులుగారు భావించిచూడగ నసుజంపుశత్రువుల్ ఘనగుణాఢ్య।
అ॥ ఇదియేమిభూపాల ఇటులాడదగు మేనల్లురపగవార లనగజనునే।
క॥ అక్రూరవారు మేనల్లుండ్రుగారయ్యా నారాయణాంశజు లైనరులుగారు।
అ॥ అదియు నీకెట్లుదెలియును వదలుమగను।

క॥ నారదుఁడు వచ్చి చెప్పెను నాకుఁ దెలియ ।
అ॥ కలహభోజనుం డగుటచే వలికె నటుల ।
క॥ దేవమునీంద్రుని హితములు దెలియఁ దరమె॥

అక్రూరుని - వాక్యము

వ॥ భూపాలా యీలీల బల్కెదరేమి బాలకులు నీతో నోలంబు సేయఁజాలుదురే చాలుచాలింపుము యీ జాలిమాటలు పల్కఁబోలునే గొల్లలు బల్లిదులగుదురే వారలు నీకు మిత్రులుగాని శత్రులుగారు యా నారదుండు కలహప్రియుండుగాన నటులబల్కెపోయె యా వాక్యములు నిక్కవంబని నమ్మకుము మేనల్లుండ్రపై కరుణారసము మానకుము కంసభూపాలా!

కంసుని దరువు - హిందూస్తాని - కాఫి

1. సురమునీంద్రుని వాక్యముల్ చుల్కఁజేయునే ♦ పరమమిత్రుఁడననుచు
   నిను నాభావమందున నమ్మితి॥ సుర॥
2. శత్రుపక్షపుమాటలు లిప్పుడుచాలా బల్కెదవిచ్చటన్ ♦ మిత్రభేదము
   సేయఁజూచెదు మేరయే యక్రూరకా॥ సుర॥
3. నిన్ను జీవము తోఁడవిడిచిన నిశ్చయంబుగ దగదుగా ♦ నన్ను గాయక
   ధారచేనిను బట్టినేవధియించెద॥ సుర॥
4. ధరణిలో యిగుదూరు నేలిన మురహరుండెదిరించినన్ ♦ కరుణఁజూడ
   తగదు రాయిక ఖండితంబుగ ద్రుంచెదన్॥ సుర॥

కంసుని - వచనము

వైరిజనంబుల బెంచినపిమ్మట గీడగునని యెంచి బలరామకృష్ణులను వారిపక్షపాతులగు వృష్ణిభోజదాశార్హులాదిగా వసుదేవుగ్రసేనుండు మొదలయినవారినిన్ బరిమార్చి జరాసంధాది నామిత్రులతో గలసి సింధురాట్పృతుష్టయబంధురవసుంధర భారావహ దురంధరుండనై యుండగోరి యీరహస్యము నీకుం జెప్పి తంపతలంచిన మిత్రుండవో శత్రుపక్షములగు మాటలాడుచున్నవాడవు నిన్ను మిత్రుండని నమ్మరాదు గాన నిప్పరిగాయుధముచే నీతల ద్రుంచి నిప్పనికి మరియొకనిన్ బంపుచున్నాను చూడరా యక్రూరా.

అక్రూరుని - వాక్యము

క॥ దేవర నీవయిన మనో ।
భావము దెలియంగ గోరి బలికితినిటులన్ ।
యేవిధినైనను జని నను ।
దేవతనాథవుల దెత్తు తేజము మెరయన్ ।

ఉ॥ చంపినవానిజాడ నృపాలక మానవులైన తప్పునా।
హింసకు దైవయోగముల నింపుకగానదు తోచినట్లు ని।
మ్మంచ గళించరింతు రది గానవచ్చునె యీశ్వరేచ్ఛ న।
ప్పింపగరాదు నీవగతు బిడ్డలదెచ్చెద వోయివచ్చెదన్।

వ. నీమనోభావంబు దెలియుటకై నిటుబల్కితినిగాని నిక్కంబుగా బల్కినవాడనుగాన మీయిష్టప్రకారంబునన్ బోయి రామకృష్ణుల నిప్పటికి బిలుచుకొని వచ్చుచున్నాను నాకిదే సెలవొసంగుమయ్యా కంసమహీపాలా.

కంసుని వాక్యము.

వ. కడు జాగ్రత్తగాబోయి మిత్రభేదంబున జేసి కార్యంబు చెడకుండా చక్కబెట్టుకొనివచ్చి నాయిష్టంబుతీర్చుమా మిత్రసత్తమా.

సంధి - వాక్యము

క॥ యీరీతి సెలవుగైకొని।
యారాత్రియు నచటనుండి యక్రూరుండున్।
తేరెక్కియు మథురవిడిచిన।
మారాముని జూడజనుచు నతిహర్షమునన్।

అక్రూరుని దరువు - కేదారరాగం - ఆదితాళము

ఎంతపుణ్యము గల్గెరానాకు ♦ ఔరౌర నేడు॥ ఎంత॥

1. ఎంతపుణ్యము గలిగెనాకు యేమితపముచేసియుంటినో ♦ అంతరంగమందుచాల ♦ చింతాగదోచె కంసుకెంతానివర్ణింతు॥ ఎంత॥
2. ధనములతులకొలదిమున్ను దానధర్మము జేసియుంటినో ♦ మనంబులో ఘనంబుగా ♦ తనుజారికృష్ణుని దర్శింపగలిగెను॥ ఎంత॥
3. మానవులైనావలనుతిరిగిన కానరాడు శ్రీనివాసుడు ♦ నేనుజేయుపుణ్యవశమున ♦ గానవిలోలుని కనుగొనగలిగెను॥ ఎంత॥
4. ధారుణిలోయిగుమూరిసేలిన శౌరితో భాషింపగలిగెను ♦ యేరీతినైన నేను వారిజనాభుని సారెకుపూజింతు॥ ఎంత॥

సీ॥ శూరులు యేదేవు శోభితపదనఖ
ప్రభలచే భవతమ పటలిచేత
చిక్కగదాటుదు రక్కజంబుగవట్టి
దేవదేవునినిటను భావమలర
వైరముతోనైన వనరుగా దెప్పుని
శుభముగల్ల చేసె సొంపుమీర

వట్టికంసుని నేను యాత్మలోపల మెచ్చి
వినుతింపగదె యావిశ్వమునను

గీ॥ యితడు కంసునిబాధచే యిటకువచ్చె
దుష్టుడనుచు నను జూచి దూరునొక్కొ
లేక కృష్ణుండు ప్రేమచే ప్రాకటముగ
చేరదీసియు మన్నన చేయునొక్కొ॥

వ. ధీరులైన మానులకు సహితము సాక్షాత్కరించని దేవదేవుని సన్నిధికి కృష్ణునిమొదల తనకుగలవైరంబుచే యిచ్చటికి బిలుచుకొని వచ్చుటకై నన్నంపె. మున్ను జన్మంబున నెట్టి జపతపదానంబులు చేసియుంటినో భగవంతుని కన్నులారజూడగల్గె. యీ మేలునకు కంసుని బోలినమిత్రుండు ధాత్రీతలంబున నాకుగల్గునే యైనను యానందనందను వైరిచేపంపబడినవాడని నన్ను నిందించునో లేక మన్నించునో నా భాగధేయమెట్లున్నదో యెటులనైనను మణిగణ భూషణభూషితంబై రాకాసుధాకరబింబంబై యొప్పుచున్న జలజాతునిముఖంబు కన్నులకరువుదీర నేటిదిన సాయంకాలంబున పొందుగా సందర్శించి డెందంబున నమందానందంబు జెందెదగాక ఓహో మాటసందడిచే నందనుడిందువరుచు బృందావనంబును సమీపించితి నాహా యీవనేందిందిరరమ్యంబెంతని వర్ణింతును.

అక్రూరుని దరువు - భయిరవిరాగం - ఆదితాళము

1. యెంతవిచిత్రమైయున్నది బృందావనము జూడ ♦ స్వాంతమున యీ
   వింతాలరయ సంతోషమాయె॥ యెంత॥
2. నారికేళ జంభీర మాలూర వకుళకందరాళ ♦ పారీభద్రగేస
   రాసహకారములాచే॥ యెంత॥
3. శుకపికసారంగ హంసబక మయూర పారావాత ♦ నికరముచే
   బాహు సుకరమైయున్న॥ యెంత॥
4. మల్లెలు మొల్లెలు మంచిపుల్లామాపూలాచేనొప్పి ♦ కొల్లాగనల్లి
   నలతాగుల్మముతారా॥ యెంత॥
5. ధారుణిలో యిగుడూరు ధాముడై నారాఘవుడు ♦ చేరియిందు
   విహారింప శృంగారమైనది॥ యెంత॥

వ॥ ఆహా యీబృందావన సుందరంబెంతని వర్ణింతును దీనిసందర్శించుటచే నాడెందంబున కానందంబుబొడమె నందనందనల సౌందర్యంబు డిందుపరచు యీబృందావనంబులో గోవులమందలు పొందుగానందున్నవి యామందలో గోవిందుండు గోపసందనులతో పూర్ణేందు బింబాస్యలగు

సుందరాంగనలతో నుండున్నవాఁడో తోంటరనాంటక వెతికెదగాక ఓరా యీగోబృందముల సౌందర్యంబాశ్చర్యకరంబగుచున్నది మేలిమికంబున కాక చిక్కిన కుబ్జకోడలవలెకి జేరు కారివిరావంబును దూడలకై వెరచు గోవుల సంభారవంబును సాయంకాలంబు ప్రసవించిన నాలకొరకు వాగ రూకులై సంచరించువారును పులిశివంగి వెంగివాలవు మొత్తంబులవలన భయంబుచే యుత్రమత్తులై కాచియుండువారును తల్లులప్రోలపెల్లురేగి ప్రేభృతకులేగలను పరస్పరవిరుద్ధంబుచే డీకొని యుద్ధంబుసేయు వృషభంబులను మగలమూమలవంచించి పంచాయుధ భల్లభగ్నహృదయులై గృహాకృత్యంబులుమరచి శంకిలక సంకేతస్థానంబుల గృష్ణాగమనలిప్సులైన గోపకామినులును మరియు యీ ఘోషంబుయొక్క వృత్తాంతంబు మంతనంబున యంతబాగడిన నిసుమంతైన కొరంత దీరదయ్యె యిందులో యవక్ర పరాక్రమ చక్రపాణియగు కృష్ణుండు గోపబాలురతో యచ్చట యాటలాడుచున్నవాడు నేను యిపుడేపోయి సంభాషించెదగాక.

శ్రీకృష్ణుని దరువు - నాటరాగము - రూపక తాళము

1. వెడలెక్రృష్ణుడపుడు చాలవేడుకలరగా ♦ పుడమి ధగధగ వడకుచుండ
   వెడిదముగను యడుగులిడుచు॥ వెడలె॥
2. పొందుగాను సుందరాంగా యిందుబింబము గుందచేయ ♦ నందమైన
   శ్రీముఖారవిందముతో డెందమలర॥ వెడలె॥
3. చారుభూషణములు వస్త్ర జాలములను దాల్చుకొనియు ♦ కోరికలర
   ప్రభువ్రయనుచు గోపసుతులు గొలుచుచుండ॥ వెడలె॥
4. ధారుణి యిగుడూరి నేలిన పారసారథుడైన సౌరి ♦ భూరితరముగ
   నాటలాడ బుద్ధినందు నుంచి వేగ॥ వెడలె॥

గోపబాలుర - వాక్యము

వ॥ శ్రీయదువంశపయః పారావార రాకాసుధాకరా దయా దాక్షిణ్య కారుణ్య లావణ్య గుణగణాలంకారా సకలలోకవినుత చరణ యుగళా మణిగణస్థగిత ప్రభాసంకల్పితభూషణా భూషిత విశేషాభివేషా నిత్యదాసజన మనోల్లాసా మీపాదపద్మంబుల కిదెవది వేలు వందనంబులు స్వామీ శ్రీ కృష్ణా.

కృష్ణుని - వాక్యము

వ. ఆహా ఓరోరి గోపబాలకులారా మనమీ సాయంకాలంబున ఘనతరంబగున సంతోషాతిశయంబున త్వరితంబున కరముదమున సరస

విట్టలంబుగా గట్టిగా పుట్టినట్లు నప్పటులను మొదలుగాగల నాటలు నూటిగా నాడుదము రాండోయి బాలకులారా,

గోపాలకుల - వాక్యము। ఆహా తమయిష్టప్రకారము అటులనే ఆడుదము శ్రీకృష్ణా.

సంవాదము - సీసపద్యము

కృ। అదెవాడునోడెను యతివేగ చెండుతో బట్టికొట్టుడు వాని బాలులార।
గో। వాని చెండుతో మేము వానికొట్టితిమయ్యా వీడు జిక్కడు వేగ వేళ్ల।
కృ। మనయుద్దినివ్వడుమచ్చరంబునకొట్టె వాని వేయుదుమిరాదువదలకుండ।
గో। నేను వేయగవాడు నిల్వలేకచ్చట పారిపోయెనుజూడు పరమపురుష।
కృ। అప్పటులునాడుకొందమే దెప్పరముగ।
గో। జెప్పినట్టుల జేతుము చెలువుగాను।
కృ। ప్రభువుగాగను నేనుండు ప్రజలుమీరు।
గో। నీకు సేవలు సేతుము నీరజాక్షా।

సంధి-వాక్యము। ఇట్లున్న సమయంబున నక్రూరుండేతెంచి కర కమలంబుల్ ముకుళించి శ్రీకృష్ణునింగాంచి యిట్లనియె

అక్రూరుని - దరువు - హిందూస్థాని - ఆటతాళము

1. వందనంబిదె మీకు దేవకీనందనా శ్రీకేశవా ♦ సుందరంబగు మీపాదార విందములకే ప్రమొక్కెదా। వందన।
2. మేరుభూధర ధైర్యమాధవ వారిజాక్షజనార్దనా ♦ భూరితర మహి మాతిసాంద్రా చారుసత్య సుభామణా। వందన।
3. పురహరార్చిత పరమపావన గరుడవాహన నరహరీ ♦ దురితదూరణ మోక్షదాయక వరదదాసపోషణా। వందన।
4. ధారుణిలో యిగుదూరి నేలిన శౌరి దైత్యవిమర్ధనా ♦ కోరికలరగ వినుతిజేసెద కోమలాంగ పరాత్పరా। వందన।

వ దీనరక్షకా భక్తపాలనా దాసజనపోషణా యఖిలాండకోటి బ్రహ్మాండనాయకా ఆదిమధ్యాంతరహితా ఆపద్బాంధవా సర్వాత్మకా వేదవేద్యాదురితదోషణా దుష్టజనఖండనా చక్రహస్తా భవదీయపాదా పుండరీకంబులకిదే దండప్రణామంబు లర్పించెద గైకొని రక్షింపుము పుండరీకాక్షా.

కృష్ణుని - వాక్యము

క। రమ్మా మిత్రాగ్రేసర।
రమ్మా కూర్చుండుమునిచట రాయుతతేజా।

రమ్మా మధుపర్కములకై ।
రమ్మా నినుగాంచి నాదు కోర్కెఫలించెన్ ॥

వ॥ మిత్రోత్తమా యిత్తరినిన్ను దర్శించుటచే నాచిత్తంబున సంతోసాయత్తంబు వాత్స్యానియే ఇచ్చట ముచ్చటలలరిన మణిగణ ఘృణులచే రమణీయంబై ముద్దులుగుల్కు పెద్దగద్దియపై నివసించుము ఈ యర్ఘ్యపాద్యాది పూజాద్రవ్యంబులుగ్రహింపుము భవదీయాగమనంబున మేము ధన్యులమైతిమి నీ వెచ్చటనుండి యిచ్చటికివచ్చితివి నిన్నిచ్చటికి బంపినవారెవరు చెప్పర విన్నవింపుము సచ్చరిత్రా.

అక్రూరుని ♦ వాక్యము

వ॥ గోపాలశేఖరా గోపుర దీపితంబై ప్రాకటయశోవిశాలంబైన మధురాపురంబునుండి భవన్మాతులుండగు కంసమహీపాలుని పంపున సత్వరంబుగా నిటకు వరతెంచితిమి మిమ్ములదర్శించి కృతార్థుండనైతి మదీయజన్మంబు పావనంబయ్యెను స్వామీ దేవకీనందనా!

కృష్ణుని - వాక్యము

క॥ శుభమే నీకును సఖులకు ।
శుభమే చుట్టాలకెల్ల శుభమే ప్రజలన్ ।
శుభమే మాతలిదండ్రికి ।
శుభమే మామకంస భూభుజకెలమిన్ ॥

వ॥ నిర్వక్రుండవైన యక్రూరకా నీకును సకలబంధుజనములకును మదీయమాతులుండగు కంసమహేంద్రుండు మొదలుగాగల పౌరజనంబులకు శుభంబే కదా యిదియటుండగాక,

కృష్ణుని దర్వు - నాటకురంజి - ఆదితాళము.

వినుపింపుమయ్యాయో ♦ వినుతానుగుణాకరశేఖర॥ విను॥
1. ఘనతరమైనమా ♦ జననీజనకులు శుభకరమే॥ విను॥
2. అనుమానంబధరమే మేముజననమొందిన తలిదండ్రులకును ♦ ఘనకారాగృహం
బెవుదుకాపురం ♦ బై బరగెనుగా॥ విను॥
3. దీనత్వమున నెంతి దిగులు వహించియున్నారు ♦ మానసమున శోక
మగ్నులై విలపించెదరో॥ విను॥
4. ధరణిలో యిగుదూరి దశరథరాముండనినను ♦ విరివిగా నమ్మియుంత
వెతలొందగనైనవారికి॥ విను॥

వ॥ మిత్రసత్తమా మదీయ జననకారణమున వసుధజననీజనకులైన దేవకీవసుదేవులు కారాగృహానిబద్ధులై యంతవ్యసనాక్రాంతులై చింతిలుచున్నవారో కరుణుడుగ నన్నుసరసిజనాభుండని వదలక వదలముగా

మదినమ్మి తుదికి కష్టపాటులు వారికి వాటిల్లెనే యకటా వారలమర్త్య గర్భంబున నావిర్భూతుండనై నందునకు ఫలితంబేమి యదుశేఖరా యట్టి కేలక విట్టలంబుగా వారిట్టి కష్టంబులు గట్టిగా పొంది యట్టుల ప్రాణంబులు బట్టియున్నవారో నీవిక్కడనవచ్చువరకు మిక్కుటంబగు దుఃఖంబుచే క్రష్ణవనాలో విన్నవింపుమని మన్ననతో నేమైన చెప్పిరే యింక మాకింతియేగతియని యలసిసొలసి యంతయేడ్చిరో కుచందబుననున్న వారో యిదియునుంగాక నీవెందు నిమిత్తంబున నిక్కడికి వచ్చియున్న వాడవో తెలియంజెప్పుమా ప్రియసఖా.

అక్రూరుని - వాక్యము

సీ॥ వినుము నేవచ్చిన వృత్తాంతమంతయు
వినిపింతు శ్రీకృష్ణ వినయముగను
నారదుండొక్క దినంబున కంసుని
సభ జేరి భవదీయ జననవిధము
నందునింటలో పొందుగానినుడించి
వసుదేవుడరిగిన వార్తదెలుప
యాగ్రహోగ్రుడై యుగ్రసేనసుతుండు
నీతల్లిదండ్రుల సెరివధింప
బూనినయాదేవ మానీంద్రుడుడిగించి
దివికేగమిటుబట్టి ధ్వంసపలచి
గీ॥ వేగమున ధనుర్యాగము పేరుజెప్పి
మిమ్ము దోడ్తెమ్మటంచును మనమూను
కంసభూవల్లభుండును కడకతోడ
నన్నుబత్తెంచవచ్చితి నలిననాభా॥

వ॥ కావున నావాక్యంబుల కేమిసెలవిచ్చుచున్నారు స్వామి క్రిష్ణా.

కృష్ణుని వాక్యము

క॥ వరితోమమయ్యోమిత్రమ ।
దరుచుగ క్షీరములుఘృతము దధికట్నములున్ ।
వరకానుకలును చేకొని ।
మరునాడరుగుదుముమనము మధురాపురికిన్॥

వ. కావున నేడంతయు నీబృందావనంబున మదీయ మందిరంబున నివసించియుండవలె మిత్రశేఖరా.

అక్రూరుని-వాక్యము॥ వ॥ మంచిబుద్ధిస్వామీ శ్రీకృష్ణా!

కృష్ణుని - వాక్యము

మ॥ ఘనాధుండు సుఖంబు జూడ బిలువంబు త్రెంచినాడ్వేభుఁ ।
గానంబోవలె పాలు నెయ్యి పెరుగుల్ కట్నంబులున్ కానుకల్ ।
మీ నేర్పొప్పగ గూడ పెట్టుచు లగన్ మీమీని వాహనంబులన్ ।
యానంబుల్ గొని రండు పొందు మధురాయాత్రాభిముఖ్యంబుగన్॥

గోపకుల - వాక్యము

క॥ కడవలకు పాలు పెరుగును ।
కడుకమ్మదనంబు రాగ గాచిన నెయ్యిన్ ।
నిడుకొని మాశకటములతో ।
వెడలుదుమిక మధుర జేర వేట్కతో కేవ్వున్॥

సంధి వాక్యము.

వ. అప్పుడు శ్రీకృష్ణుండు నారాత్రిగడపి యక్రూరునిం గాంచి యిట్లనియె.

కృష్ణుని వాక్యము

వ. ఓహో! అక్రూరా ఇదిగో సూర్యోదయావసరంబయ్యె నందాదిగోపకులు నిజస్యందనంబు లెక్కి యమునాప్రయాణంబున నుద్యుక్తులై రింక బలరామ సహితుండనై భవదీయ్యరథంబునన్ నివసించితి! క్రమన రథంబును మధురాపురంబునకు తీవ్రంబునం నడిపింపుమా మిత్రశేఖరా,

అక్రూరుని వాక్యము

వ. మంచిబుద్ధి ఆలాగే నడిపించుచున్నాను స్వామీ శ్రీకృష్ణా.

వెడలిరి రామకృష్ణులు మధురాపురమునకు॥ వె॥ వెడలిరి తమ వెంబడినందాదుల ♦ నిడుకొని కడుముద మలరగ తడయక॥ వె॥ శకటంబుల కానుకలిడుకొని గో ♦ పక నికరము రూపికతో గొలువగ॥ వె॥ పూలవానసర జాలముగురువగ ♦ పాలు నెయ్యి దధిభాండంబులతో॥ వె॥ కలుషహృదయుడగు కంసనృపాలుని ♦ యిలగూల్చెదమని యిరువురుశూరులు॥ వెడలిరి॥

సంధివాక్యము

గీ॥ రామకేశవు లీరీతి రమ్యముగను
క్రూరరహితాత్ముడయిన యక్రూరసహిత
ముగను వేవేగ మధురాభి ముఖులునగుచు
జనిచని కళిందకన్యను గనిరిముందూ॥

వ. ఇట్లు కాళిందీ ప్రవాహంబు గనుంగొని బలభద్రునింగాంచి శ్రీకృష్ణుం డిట్లనియె.

కృష్ణుని దరువు - భయిరవి - అటతాళము.

ఔరౌర యెంతసుందరము ♦ యీ అందమౌ కాళిందీ ప్రవాహము। ఔ। నారికేళామ్ర ఖర్జూర వనస♦జంభీర వృక్షముల శృంగారమౌ తీరము ♦ శారికముల మయూరముల పికవారముల సంచారమైవరసారసారసపార భంబున ♦ మీరుచున్నది చేరిచూడగా। ఔ। ఇందిందిరములారాముల ఫుల్ల ♦ దిందీవరాంభోరుహములు ♦ మందారమారుతముల మలయు మరాళన ♦ బృందభరితమై చెన్నొందు కల్లోలములు ♦ పొందుమీరెడు సయికతంబుల సుందరంబేమందు త్రిజగములందు వెతకినలేదు యిట్టి కళిందనందనలోలు ప్రవాహము। ఔరా। తరుచైన నిర్మలజలమౌ ♦ దీని ♦ త్రావిన తీరుదాహము ♦ ధరణిలో యిగుదూరి ధాముడై వెలసిన్న ♦ గురుడశ్వకాంఘ్రిని గర్భీకరించియు హరుని కెంజడలందు వెలసిన పరమ పావనిసురనదీమణి ♦ ధరణికిల్ దిగజారినటువలె మెరయుచున్నది వెంచి చూడగ। ఔరా।

క. అన్నా బలభద్రాయా
   విన్నిటికి దీటుగల్గి మిక్కిలి సొంపౌ
   రోన్నతికెక్కెను కంటివి
   కన్నులగ నీకళింద కన్య ధన్యా।

వ. కావున ఈ కాళిందీప్రవాహంబున బరుచున్న మణిగణ సమూహ్య అంబులు త్రావి నావలపోవలయునన్నా బలభద్రా।

బలరాముని వాక్యము

వ. మంచిది నీయిష్టప్రకారంబున ఈ యమునానదిం జేరి చల్లని సలిలంబులం త్రావి వత్తము రావయ్యా తమ్ముడా శ్రీకృష్ణా।

కృష్ణుని వాక్యము

వ. ఓహో అక్రూరా।

అక్రూరుడు। ఏమయ్యా స్వామీ శ్రీకృష్ణా।

కృష్ణుని వాక్యము

క. ఈయమునా నదిజేరియు
   తోయంబులు త్రావిపిదప దొలగక నవలన్
   బోయిన శుభము గల్గునని
   పాయక నామది జనించె భవ్యచరిత్రా।

వ. కావున మేమిరువురము జని కాళిందిప్రవాదంబున చల్లనంబు లగు పానీయంబులు గ్రోలి జనుదెంచువరకు నీవీతరుమూలల సమీపంబున రథంబు నిలువుకొనియుండుమా మిత్రశేఖరా।

అక్రూరుని వాక్యము। వ. మంచిబుద్ధి తమయాజ్ఞప్రకారంబున యుంటూయున్నాను పోయిరండి స్వామీ శ్రీకృష్ణా।

సంధివాక్యము-క। అప్పుడు యమునానదికిని । గుప్పునజని యా యశోద కొమరుడు బలుడున్ । నొప్పగ చల్లని జలముల । దప్పికదీర్చుక యు సన్నుతమ్ము లిరువురున్। వ। రథంబు ప్రవేశించి శ్రీకృష్ణుండ క్రూరునిం గాంచి యిట్లనియె.

కృష్ణుని కందార్థము। ఈ కాళిందీప్రవాహమును । ప్రాకటముగ జొచ్చి మంచి పానీయములన్ । చేకొనిద్రావియు నిచటికి । జోకతో వచ్చితిమి మేము । సురుచిరగాత్రా । దురితవిజైత్రా।సుగుణచారిత్రా। కరమర్థితోనీవు గ్రక్కున నచటికి । నరుదెంచినీవు దాహము దీర్చుకొని రమ్ము। తరగనీవిచ్చటికి వచ్చెడువరకు స్యందనమున వసియించియు । గురుతరంబుగ మేము నికనీకడ నదియావమునందెయుందుము। సురుచిర గాత్రా। వ. కావున జాగ్రతగాపోయి దాహంబు తీర్చుకొనిరమ్ము ప్రియసఖా।

అక్రూరుని కందార్థము। దేవా మీయానతి నా । భావంబుననిల్పి జనియు పానీయంబుల్ । ద్రావియుద్రాహముదీర్చుక । వేవేగమె నిటకు వత్తు విమలచారిత్రా । దానవజైత్రావిధినుతగాత్రా । అమరేంద్రా వంద్యా మీరమణీయమగుపాద।కమలములకు మ్రొక్కి కాళిందికరిగెద । క్రమము దెలియని సుమతి వీడని కరుణ నాపై వదలకనుడో । కమర శత్రువిరామకేశవ సెలవొసంగియు నన్ను బనుపుము । విమలచారిత్రా।

వ। కావున నాకాజ్ఞ యొసంగుము స్వామీ శ్రీకృష్ణా।

కృష్ణుని వాక్యము-వ। మంచిది జాగ్రతగా పోయిరావయ్యా అక్రూరా।

సంధివాక్యము। క। అని కృష్ణుని సెలవు గైకొని యక్రూరుండు చాల కోరికమీరన్ । జనికాళిందీజలముల । గనినిజ హృదయమున ముదము గదురగ బలికెన్। అక్రూరుని వచనము। ఆహా ఈ కాళిందీ జలంబులు యెంత నిర్మలోదరంబులై యుండెనే నీ నదియందు విధిపూర్వకంబుగా వేదమంత్రంబులు జపియించుచు స్నానంబు గావించెదగాక।

చ। చల్లనిపానీయంబుల।నల్లదెబలరామకృష్ణు లగుపడుచున్నా । రుల్లమున కద్భుతంబుగ। తెల్లముగా నిట్టివింత చలియగవలయున్।

వ. రథంబుపైనున్న రామకృష్ణులీజలంబులన్ గానంబడుటకు కారణం బేవిధంబు మరియుం జూచెద ఆహా తరాంగ మధ్యంబున కృంగార మూర్తులై నివసించియున్నవారు మరల నీటిలోసంజూచెదా।

క॥ శేషుడు సహస్రవక్త్రక । భాసుడు నిర్దళితరోష భూరి ప్రాభ యుతం॥ తోషుడు వరకుశలయుతు భూ । ద్వేషుడుగ నబడెను నీట వివరింపగన్॥

వ॥ మఱియు జూచెను.

క॥ ఆభోగితల్పమందున । శోభాలంకృతవి నీల సుందరగాత్రున్ । దై భక్తవత్సలుండగు । శ్రీభగవంతుడు వెలయు చిత్రముగాగన్॥

వ॥ చారులక్షణలక్షిత నఖపాదగుల్ఫజానుజంఘోరు కటినాభి మధ్యోదరుండును సాదరుండును శ్రీవత్సకౌస్తుభ విరాజిత విశాలవక్షుండును పుండరీకాక్షుండును శంఖచక్రగదాపద్మ హస్తుండును సత్త్వగుణ ప్రశస్తుండును బ్రహ్మసూత్ర కటిసూత్ర హార కేయూర కటక కంకణ మకర కుండల కిరీటాది విభూషణుండును భక్తజనపోషణుండును సుందరకపోల ఫాలనా సాదరవదన కర్ణుండును నీలనీరదవర్ణుండును కంబుకంధరుండును గుణాగుణ బంధురుండును ప్రహ్లాద నారద సునంద నందప్రముఖ సంభావితుండును శ్రీపుష్టితుష్టికీర్తి కాంతిలోర్జావిద్యాశక్తి మాయాశక్త్యాది సేవితుండును నైరయువ్వ నప్పరమేశ్వరునక్రూరుండు భక్తిసంభ్రమములు దగ్గలంబులుగా గద్గదకంఠుండై దిగ్గున గరంబులు ముకుళించి యిట్లని వినుతించె॥

దరువు - కమాను - రూపకము

నిన్నుబొగడ తరమె శ్రీహరీ॥ నీరజాక్ష శౌరీ - దనుజారీ॥ నిన్ను॥ సన్నుతింప శక్యమె నీవు-బన్నియున్న మాయలన్ని కన్నులకద్భుతమయ్యెను సన్నుత సురవరవరహరి॥ నిన్ను॥ గంటి మొదట రథముదిగానూ ♦ కన్నులలరగాను జలములో ♦ నుండగంటిమరలమిమ్ము ♦ వొంటిశేషాంగంబు నగను ♦ గొంటిని మరి వింటనే॥ నిన్ను॥ పరమపురుష భక్తపాలనా ♦ వరసదానపోష ♦ కరుధాకర ♦ ధరణిలో యిగుదూరు నేలిన ♦ ధరణిజా మనోహరా మిము ♦ నిరుపమమది కొనియాడగ నేనెంతటివాడ సుభువి॥ ని

సంధివాక్యము॥ వ. ఇట్లనేక విధముల ప్రార్థింపుచున్న నక్రూరునికిం గాళిందీ పానీయమున తనపూర్వశరీరము దర్శింపజేసి రక్షించినటుల చందమున నంతర్ధానుండైన నక్రూరుండు జలములన్ వెడలి భయము జెందుచు రథముకడకే తెంచిన నతనిన్ గాంచి శ్రీ క్రిష్ణుం డిట్లనియె.

క్రిష్ణుని దరువు - బేగడరాగం - అటతాళము

ఇంతతడవు నీవు ఏలా జేసితివయ్యా ♦ తెలిరింపు యదుశేఖరా ♦ వింతలాయె నీదు విధమెల్లచూడనీ ♦ స్వాంతాంతము లాయె మౌనమందె దవు॥ ఇంత॥ చెలువంద జలములు చేతవచున్నావి ♦ చలికాగా యీలావే శవు ♦ తలపోయనభయమున దరణీస్థలంబున ♦ గల్గానిశోధ్యము జలమున

గంటివే॥ ఇంత॥ ధరణిలో యిగుడూరి ధాముడై వెలసిన ♦ ధరణీజవల్ల
భుడౌ ♦ పరమాత్మునకు నీవు భక్తుడవై చాలా ♦ బరగూచునేడు విభ్ర
ము చెంద నేటికి॥ ఇంత॥

వ॥ ఓహో అక్రూరా కడునదీజలమునందుండిన కాళింది ప్రవాహం
బున చల్లనిజలములు ద్రావంబోయి గడువడిగరాక తడయుటకు కారణ
మేమి ఇదియునుగాక భువియాకాశముల గవరాని చోద్యములు నీకు జల
ములలో గానంబడిన యచ్చట జరిగిన వృత్తాంతమంతయు ముచ్చటతో
వెరిగింపుమా మిత్రశేఖరా.

అక్రూరుని వాక్యము॥ క॥ నీలోన లేనిచోద్యము। లేలోకములందు
జెప్ప రీశ్వరనీటగ । నేలంనింగినిదిక్కుల । నీలోచోద్యంబులెల్ల నెగడె
మహాత్మా॥ వ॥ హేముకుందా నీయందుగలుగని చోద్యము లెందైనను
గల్గనేరవని బుధజనములందు రిదియునుంగాక నీయందుగలచోద్యములు
భువియాకాశ దిగ్జలములందు ప్రకాశింపుచుండు గదా మహాత్మా

క్రిష్ణుని వాక్యము॥ గీ. వినుముయక్రూర నామాట వివరముగను
గురుతరంబుగ పడమటికొండదరికి । ప్రొద్దుబోవచ్చునది తీవ్రముగనీవు ।
మనరథమునడిపింపు మధురకేగ॥—వ॥ ఓహో అక్రూరా సాయంకాలము
సమీపించె నింక తీవ్రమున మనరథము మధురాపురముచేర నడిపింపుము
మిత్రశేఖరా!

అక్రూరుని దరువు - నాట - ఆది

మధురాపురమును జేరగ నడిపెద మనరథమునుగనుమా ♦ మధు
నాథనరయుక మాటమాత్రమున మనముపోగలమూ॥ మధు॥ దినపతి పడ
మటి కొండను చేరక మును పేమిమ్ములనూ ♦ గొనకొని పురయువతీశృంగా
రమునగనుగొన జేసెదనూ॥ మధు॥ బలుజవములుగల తురగములివియని ♦
భావింపుమునిజమూ ♦ సలలితముగ యిగుడూరీశ్వరమది సంశయమొం
దకుమా॥ మధు॥ వ॥ ఇదిగో మధురాపురము చేర వచ్చితిమిగదా
స్వామీ శ్రీకృష్ణా.

క్రిష్ణుని వాక్యము॥ వ. ఓహో యక్రూరా మనకు కాళిందీ
తటంబువం దాలస్యంబయిన నందాదులు ముందుగావచ్చి పురోపవనంబు
నందు నివసించియున్నవారు లచ్చటికిగా మనరథంబు తీవ్రంబునగా దోల
వయ్యా మిత్రశేఖరా॥

అక్రూరుని వాక్యము వ॥ మంచిబుద్ధి తమయాజ్ఞ ప్రకారంబున
నిదిగో పురోపవనంబు జేరవచ్చితిమిగదా స్వామీ శ్రీకృష్ణా॥

కృష్ణుని వాక్యము. వ. ఇదిగో యిప్పుడు సాయంకాలంబయ్యె

వింత నీవు రథంబుగొని పురముచేరబోదువు వేయక మేము వచ్చెద
మయ్యా మిత్రశేఖరా।

అక్రూరుని దరువు - శహాన - అటతాళము.

నారాయణ కేశవా ♦ శ్రీలక్ష్మీ ♦ నారాయణ కేశవా ♦ నారదాది మునీంద్రవందిత । సవ్యమంతర భవ్యరూపక ♦ ఘోర దారిద్ర్యాంధకార విదారభాస్కర యదుకులోద్భవ। నారా। దేవనాయింటికిని మీరలు శీఘ్రముగ వేంచేయవలయును ♦ పావనం బాయెమద్గృహంబును భటుని పెద్దం జేయుతగదె। నా। బీదజనుడని నన్ను దలంచక ప్రియముతో మద్గృహము జేరియు ♦ నాదరించియు నేనొసర్చెడు నర్ఘ్యపాద్యాదులు గ్రహింపుము। నా। నిత్యముగను యిగుడూరు నెలిన నీరభద్రాకారీర కృష్ణా ♦ భృత్యునిగ ననుజూచియును కృతకృత్యునిగ భావింపు దేవా। నా।

వ. దేవా ముందుగా మద్గృహంబునకు వేంచేసి భగవద్భక్తుండు భక్తిపూర్వకంబుగా గావించు పూజాద్రవ్యములు గ్రహించి పుత్రమిత్ర కళత్ర బంధుయుతంబుగా మమ్ముసత్కరించి మదీయ మందిరము పవిత్రముగావించి పోవలయునని ప్రార్థించుచున్నాను స్వామీ శ్రీక్రిష్ణా.

క్రిష్ణుని - వాక్యము. క। యాదవులకువగవాడై । పాదుగమత మత్సరాది భావంబువనీ । మేదినితిరిగెడుకంసుని । సాదరముగబట్టిద్రుంచి సంతోషముగన్। వ। భగవద్గృహంబు గనుంగొనవచ్చుచున్నా నింక నీ వీ రథంబుగొని పురమునకరిగి మారాక మామయగు కంసున కెఱింగింపుమా మిత్రశేఖరా।

అక్రూరుని వాక్యము। వ। మంచిబుద్ధి అలాగే పోయివచ్చుచున్నానుస్వామీ శ్రీ క్రిష్ణా.

సంధి వాక్యము। గీ। అనుచు వేగంబె యక్రూరు డరిగి కంసు । నతనితో రామక్రిష్ణులు వచ్చిరనుచు । విన్నవించియు పౌరులువినుతిసేయ జనియె నిజగృహమునకును సంభ్రమమున।

ద్విపద। అంతట శ్రీకృష్ణు డపరాహ్ణవేళ ♦ వింతగా సంతోషవిశదాత్ముడగుచు ♦ వరగ బలభద్ర గోపాలురతోడ ♦ ధరణియు పతిముఖ దర్పణంబనగు ♦ భాసురంబై నట్టి పరిణములచేత ♦ ప్రాసాదములచేత బహు గలచేత ♦ విలసిల్లు శృంగార వీథులచేత ♦ వలనొప్పు యుద్యాన వనముల చేత ♦ రహిమించు రత్న హర్మ్యములచేత ♦ బహువాద్యములచేత ధర్మంబుచేత ♦ ధనధాన్యములచేత ధరణులచేత ♦ ఘనరథములచేత గజముల చేత ♦ వరదీర్ఘికలచేత వాయులచేత ♦ గురుతరంబయినట్టి కోటలచేత ♦ వరకొమ్మలచేత వీథులచేత ♦ విద్యావిశారదవిప్రులచేత ♦ హృద్యరంజిత

ధరణీసురులచేత ♦ వరసంపదోజ్జ్వల వైశ్యులచేత ♦ సురుచిరసచ్ఛూ
ద్రులచేత ♦ మహిమ కెన్నెందు యామధురాపురంబు ♦ విహితంబుగా
జొచ్చి వివిధోత్సవగతుల ♦ యిగుదూరిధాముడై యింపొందుచున్న ♦ నగ
వేదివంద్యుండు వచ్చెనట్లనియె।

శ్రీకృష్ణుని దరువు - కన్నడరాగం - అటతాళం

ఏరా సుందరమా - యీ పురము బాగదగ। నెవ్వరితరమా।
యంతనంబునదీని మహిమాతిశయములు - నెంతాని నేనువర్ణింతునయా
వేళ। యెంత। వంతుకెక్కిన సౌధములుబల్ వింతలై విలసిల్లువీధులు ♦
సంతసంబీపురము ధరణీకాంతకును ముఖదర్పణంబా। యెంత। రంగయిన
పరిఘలూ ♦ రాజాశ్వగర్గంబులు ♦ శృంగారవనములు చెంగల్వబావులు ♦
మంగళప్రదమైన ఘనమణి ♦ మంటపంబులు మందిరంబులు ♦ నింగితో
సాంగత్యమొన్నడు సెరపుకోటలు గోపురంబులూ। యెంతా। ఘనరత్న
వజ్రసంగత కవాటంబులు ♦ గొనబైన ముత్యాల గొలుసుకూటంబులూ।
కనకఘటిత విన్యాసవేదులు కడిదివచ్చల తోరణంబులు ♦ నానరమా
గధ గానములు నింపొదవ భేరిమృదంగనాదము। యెంత। ధరణిలోయిగు
దూరి ధాముడై నెలకొన్న ♦ వరరామచంద్రుడు వసియింపదగినది ♦ కరులు
హరులు సుగాంగనల సరిబరగుతరుణులు భటచయంబులు ♦ సురపుర
మానక దీర్ఘకల్గియు సొంపుగుల్కుచు నున్నదహాహా। యెంతా।

సంధి వాక్యము। వ। ఇవ్విధంబున గోవిందుం డమందానంద
సంతోషాడంబున నందాది గోపనందనులు సందడిగొని రోహిణీ నందన
సమేతుడై మధురాపుర సౌందర్యంబెన్నుచు వచ్చుసమయంబునా।

రజకుని వేషము దరువు - తోడిరాగం - అటతాళము

రజకుడూ చనుదెంచెనూ - వేడుకమీరా। రజ। రజకుడు చను
దెంచె రాజవీధియందు ♦ ప్రజలుబాగడ కంస భవనంబుచేరగ। రజకు।
ధాటిగసుందార ధౌతచేలంబులు ♦ మూటగట్టుకొని మూపున ధరియించి
రజ। యిగుదూరిధాముడై నెగడిన క్రిష్ణుడు ♦ నగణితముగచూడ నగర
ద్వారమునుండి। రజ। వ। ఇటులు వచ్చుచున్న రజకునింగాంచి శ్రీ
క్రిష్ణుం డిట్లనియె.

క్రిష్ణుని వాక్యము। క। రజకాగ్రేసరనీవీ । ప్రజలుంగనుగొనగ
ధౌత పటలముగొనియు । కృజముగ రాజబజారున । నిజముగ నరిగెదవు
నెవరి నిలయముచేరగ। వ। తీవ్రంబున జనుచున్నవాడవు నాకెరిగింత
వోయి రజకా।

రజకునివాక్యము॥ క॥ మా కంస ధరాధీశుని । చాకలినై యరగు
వాడ సందేశవశముల్ । చేకొని వారిగృహంబున । ప్రాకటముగ నుతుక
లొసగి బరతెంతునమిరా॥ వ॥ కావున నన్ను పలుకరించుటచే కాలహర
ణమునకు కారణమగునటు గాకుండా తొలగిపొండు బాలకులారా॥

క్రిష్ణుని కందార్థము॥ క॥ స్పష్టైనకంసభూపతి । నింటికివచ్చితిమి
మేము విందులమగుచున్ । పాటింపుమందిపటలము । నీటుగధరియించి
మేము నేటిదినమును పోవలెకంస న్నృపతిజూడగనూ ♦ సూటిగమరించిన
సుందరాంబరములు ।ధాటిగమా నిజ ధామమందునలేవు । వాటముగ
నీమాటలోగలవట్రా । గాలు వేవేగ నొసగుము । సాటిలేని శుభము
గందువు జనపతికినల్లురమౌ మేమూ॥ నేటిదినమునూ॥

వ॥ కావున తీవ్రముగా నొసగవోయి రజకా॥

రజకుని॥కందార్థము॥ గడపలలోనిమీకడుమిరా । గడపాలును పెరుగు।
నెయ్యి గ్రాసంబులుగా । గగుపారగుడిచిముదమున । వుడమిాకునివలువ
అడుగ పోలునమిాకు । తెలియగ గొల్ల బోయలబ్రతుకూ॥ బేలవై నేల
యీలీల ప్రేలితివింక । చాలూరకంస భూపాలుడు నెరిగనేని । కాలకం
ధరుదగ్ధమైనను కటకటా నీశయిన ప్రాణము । గోలుపోయెద వతనిముంగట
బాలకా వేగంబతొలగుము॥ బోలూనే॥ వ॥ ఒరే బాలకా భోజకులమున
భూజనములు మెచ్చ జన్మించిన మాజనపాలుని రాజితా భరణచేలములు
గైకొని మాజాగధరియింప యోరాజవస్త్రంబులైన సమస్పృశములు భయము
జెందుచుండ రారా బత్తెలగొ ప్రత్తెల ముత్రుపాలు జాత్రుజాత్రున జాత్రు
కొను వెఱ్ఱిగొల్లపిల్లల యుల్లములకు మావల్లభుడు నల్లిదంబయ్యెగా నింక
కల్లరివై ప్రల్లదములు పలుకకపొమ్ము బాలకా।

క్రిష్ణునివాక్యము ద్విపద॥ ఓరిమదోద్రేకి ఓకొరిచాకి - ఊరాడ
వీధియందిందరు చూడ ♦ దురితవాక్యంబున దూలనాడకుము ♦ కరమర్థి
నాకనర ఖుడియలోపలను ♦ ఔగడొంతబారులు తీకంబయిన ♦ గడమకి
యాకరాగ్రతలమునసీదు నిడదశిరంబు మహీతలంబునను ♦ పడగూల్చి
నీముడిగ్ బాసిల్లుచున్న ♦ ధౌతచేలంబులు ధరియించికంస ♦ భూతలా
ధిపుచూడ బోదుము మేము ♦ మానకననుగాంచి మానసంబందు ♦ హీన
గొల్లడటంచు నగకాళిచెసి ♦ పలికితియిగుడూరి పరమాత్ముడైన ♦ జగ
న్నాథుండని చర్చింపవకటా॥

సంధివాక్యము॥ వ॥ ఇవ్విధమునబల్కి నిజకరాగ్రతలమున రజకుని
శిరము భగ్నము గావించిన వానివారలు పటలములుడించి పాఱిచ పఱ
చిన బలరాముని గాంచి క్రిష్ణుం డిట్లనియె.

క్రిష్ణుని వాక్యము॥ వ॥ ఓహో అన్నా బలభద్రా.

బల॥ ఏమయ్యా తమ్ముడా శ్రీక్రిష్ణా.

క్రిష్ణుని వాక్యము॥ గీ॥ ప్రజలగుండెలవిసి పగులంగ జనవారు । తలచి తలవక భయమున వివశులగుచు । రజకుడిదిగో చచ్చె ! రమణీయవస్త్ర ములే । గొనిధరియించుడీ గోపసుతులారా॥

బలరాముని వాక్యము॥ వ॥ అలాగే ధరియించితిమి నీవిసౌందర్య మున శోభిల్లుచున్న ధౌతవస్త్రములు ధరియించవయ్యా తమ్ముడా శ్రీ క్రిష్ణా॥

క్రిష్ణుని వాక్యము॥ వ॥ మంచిది అలాగే ధరియించితిని యింకపోదము పదవన్నా బలభద్రా॥—సంధి - వాక్యము వ॥ యివ్విధముగ పోవు చున్న సమయమునా.

వాయకుని వేషము. దరువు - ఆదితాళము

వాయకుడును వచ్చినపుడు వైఖరిమీరగా ♦ పాయక రామక్రిష్ణు లరుగుభవ్య రాజవీధిని వేగ॥ వాయ॥ సుందరముగ శోభిల్లుచున్న సామ్ము లెల్లనూ ♦ పొంచుమీరగొని బాటలందరుచూడగాను॥ వాయ॥ కాంచ నాంబరములుగొనియు కదుముదమునా ♦ యంచితముగ యిగురుదూరిసు నార్చ నన్నుచూ॥ వాయ॥

సంధి వాక్యము॥ వ॥ ఇవ్విధమునవచ్చి రామక్రిష్ణులంగాంచి కర కమలములు ముకుళించి వాయకుం డిట్లనియె.

వాయకుని వాక్యము॥ గీ॥ వందనంబుమీకు వసుదేవసుతులార । వందనంబువిజిత వైరులారా । వందనంబుమీకు వందితామరులార । వందనంబుశూర వర్యులారా॥ వ॥ మీకు పదివేలు వందనములు స్వామి రామక్రిష్ణులారా.

క్రిష్ణుని వాక్యము॥ వ॥ సుఖీభవ సుఖీభవ దీర్ఘాయుష్మంతుండై వర్ధిల్లుము వినయభక్తిపూర్వకముగా వందనములాచరించుచున్నవాడ వీ వెవ్వండవో దెల్పవోయి భక్తవర్యా.

వాయకుని వాక్యము॥ క॥ వాయకుడనుభవదీయుని । దేయుడ సేవ కుడ వాసుదేవముకుందా । నాయెడ ప్రియముంచియుదై । సేయుడు సే నాసగుహేమ చేలంబునొగి॥ వ॥ ఇదియునుగాక వజ్రవైడూర్య నీల గోమేధిక పుష్యరాగ మరకత మాణిక్య స్థగితంబయిన యీ కాంచనాం భరణములు ధరియించండిస్వామీ రామక్రిష్ణులారా!

క్రిష్ణుని వాక్యము॥ వ॥ మంచిది అలాగే ధరియించితిమి భవదీయ శ్రీహస్తములఁ సంతోషాతిశయముగల్గె నింక నీవు సాయుజ్య సంపదైశ్వర్యాభివృద్ధిగల్గి వర్ధిల్లవోయి వాయకా.

వాయకుని వాక్యము॥ వ॥ మహా భాగ్యముస్వామీ రామక్రిష్ణులారా!—సంధివాక్యము॥ క॥ అచ్చట నుండియు వారలు । ముచ్చటతో రాజవీధి మునుకొనిజనుచున్ । హెచ్చుగ సంప్రియమతితో । వచ్చిర బలభద్రుగాంచి శ్రీ క్రిష్ణుడనున్॥

కృష్ణుని వాక్యము॥ వ॥ ఓహో అన్నా బలభద్రా.

బల॥ యేమయ్యా తమ్ముడా శ్రీక్రిష్ణా.

క్రిష్ణుని వాక్యము॥ క॥ నే మాలంకృతుడైనను । ధాముండను మాలికునిని ధానంబునకున్ । ప్రేమంబుమీర జనకుసుమ । ధామంబులు గొనియుపోవ దగుమనకవలెన్॥—ఓహో అన్నా సుధాముండనుమాలాకారుని గృహమునకుజని యతనిచే కొన్ని పుష్పహారములు చేకొని యావల పోవలయునన్నా బలభద్రా.

బలరామునివాక్యము॥ వ॥ మంచిది అలాగేపోదము పదవయ్యా తమ్ముడా శ్రీ క్రిష్ణా॥

సంధివాక్యము॥ వ॥ అంతట॥ క॥ బలరామక్రిష్ణులిరువురు । సలలితముగ గోపబాలసంయుతులగుచున్ । చెలువుదలిర్పసుధాముని । నిలయంబును జేరజనిరి నిర్మలమతులై॥ వ॥ అపుడు సుధాముండు వారలంగాంచి కరకమలములు ముకుళించి యిట్లనియె.

సుధాముని దరువు - హిందూస్తాని కాఫీ - ఆదితాళం

రాండిరాండినాస్వాములారశ్రీ ♦ రామక్రిష్ణులారా ♦ పుండరీకదళలోచనులార ♦ మార్తాండతేజులారా॥ రాండి॥ యేజన్మంబున చేసియుంటినో యిరతసుకృతఫలమా ♦ యీ జన్మంబునమిముగాంచితి నేడెంత పుణ్యదినము॥ రాండి॥ పరమాద్భుతమయ్యెను మీరాకయు భవ్యగాత్రులారా ♦ చిరముగయిగుడూరకను బ్రోచిన వసుదేవతనయులారా॥ రాండి॥ క॥ చిక్కనిచక్కని మేనులచక్కన్ । రవిలుకానివంటి సౌందర్యములన్ । గ్రక్కున నేంచేసితిరిదే । బ్రొక్కెద మీపాద పద్మంబులకున్॥ వ॥ కావున మీరలీదివ్యపీఠములపై కూర్చొనరయ్యా రామక్రిష్ణులారా.

రామక్రిష్ణుల వాక్యము॥ వ॥ మంచిది అలాగే కూర్చునియున్నామోయి సుధామా!—సుధాముని వాక్యము॥ వ॥ యీయర్ఘ్యపాద్యాది పూజలు గ్రహించండిస్వామీ రామక్రిష్ణులారా.

రామక్రిష్ణుల వాక్యము॥ వ॥ మంచిదాలాగే గ్రహించియున్నా మోయి సుధామా॥ సుధాముని వాక్యము॥ గీ॥ స్వాములార వధూజన కాములార । పోషయతులార వరగుణస్తోములార । దైత్యజితులారవసు దేవ తనయులారా । జిష్ణునుతులార బలరామక్రిష్ణులారా॥

క. నానుకృతఫలముచేతను । వాసిగవచ్చితిరినాని వానముదేరగా
గై సేయుడుత్కట భవ । దాసుడనే నౌనగుకొనుము ధామంబులోగా॥

వ. దేవా యీపుష్పహారములు గయికొని ధరియించుడీ స్వామీ రామక్రిష్ణులారా॥

రామక్రిష్ణుల వాక్యము॥ వ॥ మంచిదాలాగే ధరియించియున్నా మోయి సుధామా॥—సుధాముని వాక్యము॥ గీ॥ నా తపంబు ఫలించెను నాకులంబు । నగడ అత్యంత సేవితమగుచునాడు । మందిరంబొప్పెనిష్టార్థ మహిమగంటి । నిందుమీరలు వేంచేసినందువలనా॥

క్రిష్ణుని వాక్యము॥ క. నీగడుభక్తిగనుంగొన । మాకునుసంతో షమయ్యె మామానసమందున । నీ కోరినవరమిత్తుము । ప్రాకటముగ నడుగవయ్య భవ్యచరిత్రా॥ వ. కావున నీకిష్టమైన వరమెంతగాని మాకోరిగింపవోయి సుధామా,

సుధాముని వాక్యము॥ క. నీ పాదకమలసేవయు । నీ పాదార్చకుల తోడి సఖ్యముసుని శాంతా । వారభూతదయయును । దావసమందార నాకు దయసేయగదే॥ వ. కావున యిదియుండక్క నొండొక్కవరంబు నాకిష్టమైయుండనేరదు స్వామీ శ్రీక్రిష్ణా.

క్రిష్ణుని వాక్యము॥ వ. చాలా సంతోషమయ్యె యిదియుగాక దీర్ఘాయుదుర్బలకీర్తి కాంతి సంపదలుగలిగివర్ధిల్లుమింక మేముపోయివచ్చె దున్నామోయి సుధామా.

సుధాముని వాక్యము॥ వ. మంచిబుద్ధి నామీదదయయుంచిపోయి రాండిస్వామీ రామక్రిష్ణులారా.

కుబ్జవేషముకథ - ద్విపద.

౨ ఈరీతిబలరామక్రిష్ణు ♦ లింపుమీరంగకోరిమాలికడిచ్చు కుసుమ హార ములు ♦ వారకధరియించి వరములొసంగి ♦ యారాజవీధిని యరుగుచు నుండ ♦ వికసితవదనాబ్జ వినమితకుబ్జ ♦ సకలలేపనములు రాజనముచే కొనియు ♦ దనత్రివక్రతరూపు తప్పక జూచి ♦ జనులెల్లనవ్వలజ్జయుఘటిల్లి గను ♦ రాజితయుగుడూడ రాముడెన్నుచును ♦ రాజవీధినివచ్చె రాజీవనేత్రి॥

కుబ్జదరువు - ముఖారిరాగం - ఆదితాళము

వెడలివచ్చెను వేడుకలర ♦ వేగంబె కుబ్జ॥ వెడలి॥ వెడలివచ్చెను రాజవీధిముద్వంకల ♦ గొండలువడకనడలు ♦ తొడిబడుచుండా॥ వెడ॥ చూపులా సొంపుగులుక్కుచుండా ♦ పురిలోనడిమ్మా ♦ చూచీనవారు నవ్వుచుండా ♦ ప్రావుగనివిధలేపనములు రాజనము - యెవ్వనచేకొని గోపికతోడా॥ వెడలి॥ చందమారుబోలు ముఖముమెరయా ♦ నిజదేహమునమా ♦ సుందరాభరణములు మెరయా ♦ పొందుగ యిగుడూరు యందువసించిన ♦ యిందిరమణుని యెన్నుచుమదిని॥ వెడలి॥

సంధివాక్యము॥ క. ఈరీతిరాజవీధిని । వారక జనుదెంచియాత్రి వక్రతయగు కు । బ్జామణి మానినిగని । వారిజలోచనుడు జల్కె వై ఖరిమీరన్॥

శ్రీకృష్ణని దరువు - కన్నడరాగం - అటతాళం

చక్కనిదానా ♦ యెవతివేనీవు శరదిందువదనా ♦ నిక్కముగా నాకెరుగ దెల్పుము ♦ నీకులంబును నీదునామము ♦ మక్కువతో నిను గాంచినంతట మన్మథుడు భ్రమ జెందకుండునే॥ చక్క॥ గోపికతో యీ వేళనీవే ♦ లేపనము రాజనముచేకొని - యేవుమీరగ రాజవీధిని యెక్కడికి పొయ్యెదవో దెల్పుము॥ చక్క॥ ప్రకటితంబుగ నివుడు మాకీ ♦ పరిమళ ద్రవ్యంబులొసగుము ♦ సఖయు ముద్వంకలనుదీరియు చక్కనాదువు ♦ యెక్కుడిడుములో॥ చక్క॥ ధరణిలో యిగుడూరు నెలిన దశరథాత్మజులై వక్రీరఘు ♦ నరుడిటదని సన్నుతంగుము ♦ వలదు సంశయ మాబ్జలోచన॥ చక్క॥ వ॥ కావున నీ వృత్తాంతమంతయు సవిస్తారముగా దెల్పవే భామామణీ॥

కుబ్జవాక్యము॥ క. చక్కనివాడవు సరసవు ♦ వాక్కుల నొందుకుము నేత్రి వక్రినటంచును । చక్కదనంబులుజగమున ♦ నక్కజముగనందరికిని యమరుసెక్రిష్ణా॥ వ. ముద్వంకలు గల నాజవ్వన విలాసచక్కదనంబులకు బువ్విలుకాడా భ్రమించుట నివ్వీధిలో చూచినవారెవ్వరైన నవ్వుచుండ నివ్వీధంబున నామనంబు నొవ్వబలికితిరిగదా క్రిష్ణా.

క్రిష్ణునివాక్యము॥ క. తరుణీనావాక్యంబులు । పరిహాసపువాక్కులనుచు భావింపకుమీ । తరుణులకు లేదు నీవలె । శరదిందు ముఖారవింద సౌందర్యంబు॥ । వ. కావున నావాక్యంబులకు నీమనంబున ఖిన్నదనంబు నొందక నీకులంబేమో తెల్పవే భామామణీ॥

కుబ్జవాక్యము॥ వ. గోపకులంబుధావనుస్వామీ శ్రీక్రిష్ణా.

కృష్ణుని వాక్యము। వ. నీ నామదేయంబేమీ చెప్పవే భామామణీ।

కుబ్జ వాక్యము। వ. కుబ్జయను నామదేయంబు గలదానను స్వామీ శ్రీ క్రిష్ణా।

క్రిష్ణుని వాక్యము। క. యెవ్వరిదానవు లేమము। యెవ్వరికివ్వంగ బోదు వెటనుందువు యీా ♦ మువ్వంకల యొడలిగతి ♦ నివ్వటిలగ నేమి సేయ నేర్తువు చెపుమా।

వ. కావున జాగ్రతగా విన్నవించవే భామామణీ।

కుబ్జ వాక్యము, కావున మీా మధురాపురి ♦ దావున మందార కంసదాసిని నానా ♦ లేపములుగూర్పదాన నీవీ ♦ లేపనముల్ గొనిధరి యింపరే మీారలోగిరా। వ. కావున ఈ గంధలేపనాది పరిమళ ద్రవ్యంబులు ధరియించరయ్యా స్వామీా శ్రీ క్రిష్ణా।

కృష్ణుని వాక్యము। వ. మంచిది అలాగే ధరియించితిమి చాలా చల్లదనంబుగల్గి సర్కుల పరిమళోపేతంబై యొప్పుచున్నదిగదా భామా।

కుబ్జ వాక్యము। క. సకలేశభవత్పదకే ♦ వకురాలనుచాల సుకృతవతినైతినినే । వికమీాయానతిచొప్పున । బ్రకటితముగ సేయగల్గువను లెవ్వియహరీ। వ. కావున సేవకురాలిపై కరుణాకటాక్షంబుంచి దెల్పుము స్వామీా శ్రీ క్రిష్ణా।

కృష్ణుని వాక్యము। క. ఇప్పుడు నీసత్కృత్తికి । దప్పక సంతోషమయ్యె తథ్యంబుగనే । దెప్పరముగ మువ్వంకల । నొప్పెడు నీ యొడలు చక్కనైత్తెద తరుణి। వ. కావున జాగ్రతగా నిచ్చటికి రమ్మా తలోదరీ।

కుబ్జ వాక్యము। వ. మంచిబుద్ధిస్వామీా శ్రీ క్రిష్ణా।

ద్విపద। అంతట శ్రీకృష్ణుడన్నియు దాను, కాంతకుబ్జయొసంగు కడులేపనములు, నెయ్యంబుమీారంగ నిజదేహమునను, చయ్యనదాల్చి ప్రసన్నతనొంది ♦ వడతిమువ్వంకల బరగుచునుండు ♦ యొడలుచక్కగ నెత్తి యొంగిబంధకలచ ♦ యజ్ఞాయతాక్షుండు నతిముదంబలర ♦ కుబ్జపాదములపై గొనగొనితవదు ♦ పాదంబుపెట్టి వాదుగా ద్రొక్కి ♦ నాదరంబుగను హస్తంబులు రెండు ♦ వెలది మధ్యము క్రింద విప్పుగా జేర్చి ♦ యొలమి క్రిష్ణుడమీాది కెత్తినంతటను ♦ గ్ర్కనదాని వక్రతలెల్లమాని ♦ చక్కనై మన్మథు నాయకంబనగ ♦ కొమరొప్ప బిరుదులు కుచయుగంబులును ♦ రమణీయమైపొంపు రాజిల్లుచుండ ♦ సుందరవతార్తియై సుదతీలలామ ♦ పొందుగా దేవకీ పుత్రునిరూప ♦ సౌందర్యములుజూచి స్వాతంత్ర్యంబు నందు ♦ కందర్పకేళికి గవయుంగగోరి ♦ యిగుడుాది భామిడై యింపొం

ము చున్న ♦ వగళ్లేది వంద్యుడౌ నంతనంతనుని ♦ గనుగొని కరయుగ్మ
కరములను మోడ్చి ♦ వినయ సంభ్రమములతో నిట్లనియెను॥

కుబ్జదర్వు - ముఖారి - ఆది

తాళగజాలను దామోదర రతి ♦ కేళి దేలించుము జాలిమీరనే। తాళ
జాలాను క్రిష్ణా। తా। వేంచేయుము క్రిష్ణా నేగనాయింటికి పంచశరుని
విరి బాణములకునే। తా। ధారుణి యుగదూరు ధాముని సాక్షిగా ♦ కోరిక
మీర నన్ గూడి రమించవె। తా।

సీ. నీమంజు వాగ్వృష్టి నగడకుండిన నేను నీ పంచబాణాగ్ని నెటుల
నార్తు ♦ నీదృష్టినావయై నిలువకుండిన నేను నీ మన్మధాంబోధి నెటుల
గడతు ♦ నీ హాసచంద్రిక నెగడకుండిన నేను నీచిత్తజధ్వాంత మెటుల
జెరితు । నీవధరసుధ నింపకుండిన నేను । నీదర్పకజ్వర మెటుల నడతు।
నెట్లునిర్వహింతు నేలాగు తాళుదు కరుణయుంచి నన్ను గదియకున్న ।
బ్రతుకనివనుననన్ను భావజన్మునుడు యశోదాకుమారయువతి దైర్యహార॥

దరువు - శుద్ధకాంభోజరాగం - ఆదితాళం

నన్ను రతులాగూడి బ్రోవుమా ♦ గోపాలక్రిష్ణా। నన్ను। నన్ను
రతులగూడిబ్రోవు నారదాది మౌనివంద్య - నిన్నుగోరియున్నదాన ।
నీరజాక్షశౌరి వేగ॥ నన్ను। దేవనాయింటికివుడు తీవరముగవచ్చినన్ను)
భావజన్ము కేళిలోన భావములరగూడిపొమ్ము। నన్ను। మారుబారిగోర్వ
జల నీలధాభ్రవరశరీర ♦ ధారుణియిగుగూరు నేలిన శౌరివనుచు నిన్ను
నమ్మితి। నన్ను। సీ। మీయధరామృతనిర్ఝరపంక్తులు జిలుకవిరౌ మొవ్వావి
చలువమేర । నీవిశాలాంచిత నిర్మలవక్షంబు పోకనికుచముల పొంపునేల
నీ మృదుహస్తంబు నెమ్మితో జేర్పని చారుధమ్మిల్ల శృంగారమేల
నీకృతావలోకన ద్రవహంబు నెరపని గమనీయముఖబింబ కాంతియేల
భవ్యచరితనీదు పాదముల్ వత్తని మిగలగరయుగంబు సొగసుయేల।
సురతకేళినిన్ను నిరతంబుగూడని పద్మనాభ కోమరు ప్రాయమేల।

సంధి। క। అనికొంగుబట్టిదిగివని । వనజాక్షుని నవ్వివ్వాల వైఖరి
మెరయగ । వనితామణియగుకుబ్జను । గనుగొని యిట్లనియె ముదము
గడలుకొనంగన్।

క్రిష్ణుని వాక్యము। వ। భామామణిరో వినుమా । తాపమితమును
దీర్చిదవ గడుమోదము తో । నీము న్దరమును జేరగ । నేమంబున వత్తు
నేడు నీవగలకుమా। వ। తాల్పు మానినీ ముంచు యువ చరగనువిడిచి నీగృహ
మునకేగవే భామామణి॥

కుబ్జవాక్యము। వ. మంచిబుద్ధి స్వామీ శ్రీక్రిష్ణా.

సంధి- క॥ అనివిడు గొల్ల క్రిష్ణుడు ।
మనములరగ వేగవిధణి మార్గమునందున్ ।
చనిజనితాదులొసంగిన ।
ఘనతర తాంబూలమాలి కాగంధంబుల్ ।

క. వివిధములగు కానుకలన్ ।
నవినయముగ గొనుచుచాల సంతసమునను ।
ధవుడు ధనుశ్శాలకును ।
బ్రవిమలముగ నిట్టులనియె బలభద్రునితోన్ ।

క్రిష్ణమూర్తి దర్వు - మోహనరాగం - అటతాళం

కంటివేమయ్యా॥ ఓబలభద్రా॥ కంటి॥ కంటివెనురరాజు వింటికై వడలయా ♦ యింటిలో వెలుగొందు యీ మహాధనువును॥ కంటి॥ గురుతరమైనవీరకుత్తమైనచాలదు ♦ స్థిరమైన యీ మహాధనువును గన్నుల కంటి॥ ధరణిలో యిగుడూరు ధామదౌరాముడు కి ధరియించి వైరుల దండించదగినది॥

వ. కావున బంధుజనసమూహ డెందములకానందము సంధిల్ల బంధురమగు నీబాణము మదీయ హామహస్తమునంబట్టి మౌర్వీలతాన సంధానమొనరించి ఫెళఫెళ శబ్దము నీవసుధరాజనముల కర్ణములకు భీషణమై దిగంతరముల నిండి మ్రోయుచుండ గంధసింధురము రసాల దండము ఖండించుచందమున ఖండించి భూమండలమునవైచి భోజధరా ఖండలుని పొంకమగు బింకమునికింపుచున్నాను చూడవన్నా తాలంతా,

బలరాముడు వ॥ మంచిది అలాగే గావించవయ్యా తమ్ముడా.

క్రిష్ణుని దర్వు - తోడిరాగం - ఆదితాళం

ధనువువిరిచె క్రిష్ణుడప్పుడూ ♦ ధైర్యంబు మీరగను॥ ధను॥ ధనువు విరిచె క్రిష్ణుడప్పుడు॥ ధనువువిరిచె క్రిష్ణుడప్పుడు తనదు హామహస్తము నను♦ఘనతరముగాను బంధుజనులు భళిరె క్రిష్ణయనగ॥ ధను॥ చెందువసకల జూచువారి గుండెలవియ మతగజంబు - తొండమునను యారసాలదండ మొగినివిఱచినటుల॥ ధను॥ వరులు వలదువలదనంగ నవ్వుమొఖమునందు వెలయ ♦ ధరణిలోయిగూడూరిరాముడు ♦ హరునిశరము విఱచినటుల॥ ద॥

సంధి - వాక్యము

క. ఈ గతమున విలువ్రంచిన ।
భావమున సహింపలేగదు సట్టుడమనుచున్ ।
కావలివారలు దెంచిరి ।
కావరమించి గన్నుకానకహరిపై ।

సరస్వ-జంఝూటి-ఆది

1. కావలివారలు డెంచిరి సచట॥ గడుగోపయుతోడు ♦ కావరమున గను
   గానక క్రిష్ణుని గట్టికొట్టుడనుచు॥ కావలి॥
2. అద్దిరభూపతి ధనువిలచె యీ మొధమూధము కనుచు ♦ సుద్దివిడిం
   సహింపలగదుయని గద్దనలేచియును॥ కావలి॥
3. గనికరమున యిగుదూరను క్రోధిన ఘనుడనునేననుచు ♦ మనభయ
   మింతులేక మదినుంచకనీ ధనువుద్యుంచెననుచూ॥

వ. ఇటులొచ్చి బలరామ క్రిష్ణులంగాంచి యిట్లనిరి.

క. మహిమీద గొల్లకులమున ।
విహితంబుగ బుట్టి రాచ విలువ్వంచితిరా ।
యహహా మీకను నేడుగా ।
రహహా మీచావుగనుట యారనిమిషముననా॥

సంధి- క॥ అని రామ క్రిష్ణులిరువురు ।
ఘనికారుక్యములనుధనువు కావలివారిన్ ।
దునిమియు మధురాపురమున ।
సమువుగ విహరించి క్రిష్ణ డనారామునితోడన్॥

క్రిష్ణుని॥ వ. ఓ అన్నా బలబద్రా
బలరాము॥ వ. యేమయ్యా తమ్ముడా శ్రీక్రిష్ణా.

క్రిష్ణుని - వాక్యము

క. ధవునకడనుండు వారలు ।
మనచేవాతులయిరిహస్త మానంబయ్యోన్ ।
జనివిడుదు లక్ష్మీరాన్నము ।
గొనకొని కుడువంగవలదె గోపయూతులమై॥

వ. కావున నింకజాగ్రతగా మన విడిదిస్థలంబులకు పోదాము కదవన్నా బలభద్రా.

బలరాముని॥ వ. మంచిది ఆలాగే పోదము పదవయ్యా తమ్ముడా.

సంధి - వాక్యము

ద్విపద. ఈరీతి విడుదుల కేతెంచివేగ ♦ శ్రీరామక్రిష్ణులు స్థిర బలోన్నతులు ♦ గోపబాలురతోడగూడియానాటి ♦ ప్రావుగానంతోష భరితాత్ములగుచు ♦ క్షీరాన్నమునుమది చెలువ్రుమీరంగ ♦ నారగించి యును కంసారంభమొగిగి ♦ సరసత్వమునను యిష్టావిహారముల ♦ వరయు ప్రమత్తులై వసియించియుండ ♦ తనవురికినిరామ దామోదరులును ♦ జనుదెంచిదనయును చదులజంవుటయు ♦ ధనువుద్రుంచినవార్త సప్పక

విభుఁడును ♦ మనమున కోపాగ్ని మున్నెతనొందె ♦ సోదరయుతుఁడై శౌరి
గంభవిభుఁడు ♦ నటనలంబగు దుర్వర్ణంబుగాంచె ♦ మరణ హేతుక క్రీడ
మదిచింతనొందె ♦ మరునాడు వేవేగ మల్లరంగంబు ♦ చేరంగవచ్చెను శ్రీ
యదుకులోత్తముఁడు ♦ శౌరిపై బాల మత్సరమును బెంచి॥

కంసుని దరువు – నాటరాగం – ఆదితాళం

మల్లరంగము చేర మహితశేంద్రుడువచ్చె – సల్లలితముగను భూ
వల్లభులు గొలువగా॥ మల్ల॥ శౌర్యధైర్యస్థిరత్వ చాణూర ముష్టికులు ♦
క్రౌర్యంబుతో వెంట గదిసినడువగనూ॥ మల్ల॥ హెచ్చుగా యదుకులోత్తముఁ ♦
యాతుఁడౌ హరిమీద ♦ మచ్చరంబున తనదుమదిని విడవకనూ॥ మల్ల॥

సంధి–వ. ఇట్లు వచ్చి

క. ఆమల్లరంగ పరిసర ।
భూమిస్థిత మంచమందు భోజేంద్రుడు మా ।
న్యామాత్య సంయుతుండై ।
భూమీశులు గొలువనుండ బొల్చె నధిపా॥

సంధి – వాక్యము

ద్వారపా॥ అంతట నందాదులైన గోపకులు ♦ వింతగా జనికంస
విభునిదర్శించి ♦ కానుకలర్పించి గడువేగ యమలర ♦ భూనాథునానతి
బొంది మంచమున ♦ వసియించియుండిరి పదునగానపుడు ♦ రసికత నొరయ
శ్రీరామ కేశవులు ♦ చారునవ చిత్ర భూషణములు దాల్చి ♦ ఘోరమౌ మల్ల
దుందుభినినదంబు ♦ విని జూడగా బహు వేడుక బొడమి ♦ మనమున మారక
మత్సరంబునను ♦ బలిమిలంబుగ మల్లరంగంబు జొచ్చి ♦ కువలయాపీడపై
గోమరొందుచున్న ♦ మదగజంబును బట్టి మహిమీద గూల్చి ♦ దంతరక
తత్కరి బాలుర జంపి ♦ ధీరత్వమున తత్ప్రదేశంబు వాసి ♦ శ్రీరామ
కృష్ణులు శీఘ్రంబె మల్ల ♦ రంగమధ్యము జొచ్చి రాజిల్లుచున్న ♦ రంగుగ
యదుకులోత్తమ రక్షకుండనగ ♦ జరగిన కృష్ణుని బలమెరుంగకను ♦ సరభ
సంబున బల్కె చాణూరుఁడపుడు॥

చాణూరుని దరువు ♦ జంఝూటి – ఆదితాళం

1. ఏరా ఏరా శ్రీకృష్ణా సన్నుతగవ దేమిర శ్రీకృష్ణా॥ ఏరా.
2. ధీరుఁడరా జల్ శూరుఁడరా గం ♦ భీరుఁడరా చాణూరుఁడరా నే॥ ఏరా.
3. బాలుండైనను కాలారైనను ♦ బాలుడ గెల్వగ జాలదు రావను॥ ఏరా.
4. ధారుణిలో యదుకులోత్తముఁడని ♦ బీరతనంబున బ్రేలకురా॥ ఏరా.

క. వనముల గోవుల మేపుడు ।
తనగన్ బహు నేర్పరనుచు పృథ్వీజనముల్ ।

వినుపింపగ మాజననీ ।
ఘనముగ బిలిపించెదమిప్పు డగ్రగణ్యునిబలిగా ।

వ. కావున నీసభాజనంబుల యుల్లంబులు సల్లసింప కల్లంబుగా మనమిర్వురము మల్లయుద్ధము గావింతమురమ్ము శ్రీకృష్ణా.

శ్రీకృష్ణుని వాక్యము

క. నీతోడుతనే చెనగద ।
బీరీగా ముష్టికునితోడ చెనగెడిబలుడు ।
గ్రాతతమల్లాహవమున ।
భూతలనాథునికిమెచ్చు బుట్టింతుసభా ।

వ. కావున సభాజనంబులుచూడ రభసంబున మనముభయులము మల్లయుద్ధంబు గావింతము రావోయి చాణూరా,

చాణూరుని - కందార్థము

జవసత్వంబులుమెండే । నవినయముగసాముగలదె సత్ప్రౌఢిమెమె నవిరళముగ మెసగుటకు । నవనీతము ముద్దుగాదు నా ముష్టినుదిప్పా । గోపాలక । నామాటవినుమీ । ఈనామల్లరణంబులోనను । చెనగిపోరగ బలిశదారవు । రామాకేశవు నెవ్రవహ్నా వో । యేమిరామెరిగింపునాతో తెరిగింపుమదిప్పా ।

కృష్ణుని - కందార్థము

జనసత్వంబులుసాములు । వివరింపగ లేవుమాకు చిన్నలమౌమహా । నవికర్ణళ దేహులుభువి । బవరవిశారదులమీరు । పదరాక మేము । పొటువ తమిప్పు మెహారింపగలమా । కదనమున ధీరణీశునకుమదివుణ ముగదురగ చేయజాలము । సదమలముగ వినోదములునిక । సలుపగా నననగు నెమునకును । పదరాకమేము ।

వ. కావున యీలాటిమాటలచే కాలహరణము సేయక నాటిగా యేమేటి సభాజనంబులు పాటవంబున జూచుచుండ దాటిగా మనమిర్వురము గద్దన పెన్నుద్దులమై ఇద్దరాధిపుండు దద్దిరాయన తద్దరిల్లక పెద్ద ప్రొద్దు మల్లయుద్ధంబు గావింతము రావోయీ చాణూరా ।

చాణూరుని వాక్యము । శా । నాతోపోరగ నెంతవాడ విసిరో నా పాటియేనీవు వి । ఖ్యాతుండగు గులజుండ సద్గుణుడ సత్కార్య స్వభావుండనే । కేశాద్రుగ్రభవంబు తెల్లగలవే యీవిటపోరాడుట । శ్రీతల చూడగ గుప్పగంతులిడుతే వీడింపుగోపార్భకా ।

చాణూరుని దరువు - ఆది.

చల్లడంబు క్రిందదూరనే నా ॥ చల్లడంబు క్రిందదూరనే॥ముల్లో
కములేలునా॥ చల్ల॥ ప్రల్లదంబులేలరా ॥ బల్లిమదరనేనునా॥ చల్ల॥ ఘుల్ల
యుద్ధమందునాతో ॥ తెల్లముగను వినగజగ ॥ మల్లభువరు నలవిగాదు
గొల్లపిల్లవాడగా॥ చల్ల॥ పట్టుగా యిగుదూరరామభద్రుడైననాడుముష్టి
ఘట్టనలతెంచెట్టువరచు గట్టిజెట్టివాడనా॥ చల్ల॥

కృష్ణుని వాక్యము-సంవాదము-సీసపద్యము

కృ॥ పూతననాచేత బోరయుటగానవా ।
చా॥ యాడుదానిజంపు టదియునెంత ।
కృ॥ శకటమధాంఘ్రిచే జంపుటగానవా ।
చా॥ బండినిదన్నుట బంటుతనమే ।
కృ॥ వరతృణావర్తుని వధియించుటెరుగవా ।
చా॥ సుడిగాలినొందుట శూరతనమే ।
కృ॥ వాకదైత్యుబట్టినే బడవైచుటెరుగవా ।
చా॥ కొంగనుజంపుట గొప్పతనమే ।
కృ॥ వత్సకునిబట్టిగూల్చిన వార్తవినవే ।
చా॥ మహినిగోవును జంపుట మగతనంబే ।
కృ॥ కాళియుని గర్వమడచు సంగతియువినవే ।
చా॥ పామువడిగల ద్రొక్కుట పౌరుషంబే ।

సంవాదము - కందములు

కృ. పొగరెక్కి బెక్కెదవునే । నగణితముగనీదుగుండియలు బగులింతున్ ।
చా. మగువలగికరించియునటు । బగుళింపగనివియు పెరుగు బానలకృష్ణ ।
కృ. ధరణీశుడు సభ్యులుగన । కరగించెదచూడునీదు కన్నుల క్రొవ్వున్ ।
చా॥ తరుణులసంగతిగూడుక । కరగింపగనివియునేతి కడవలెకృష్ణా ।

సంవాదము - గీతపద్యము

కృ॥ ఔరనాశౌర్యమెరుగక దూరనేల॥ దెరలినీకండ్లరక్తముచింపుదివుడు॥
చా॥ చంచలాక్షులవంచించిదించుటకును యుట్లపైనున్న వెన్న చట్లెకృష్ణ॥

చాణూరుని - వాక్యము

క. మెచ్చుదుపాలాతోదుమరి ,
విచ్చలవిడినవ్వుచుండు విష్ణ్వక్సేనున్ ,
నిచ్చగొని దబ్బగర్ధ్వని,
చచ్చాపుమాయందు గొల్లకలు ఘనకృష్ణా.

సీ. వసుదేవసుతుఁడవై వసుధాతలంబునఁ
ధరణీ ధరము క్రింద దాచుకొనవ
కుంభిని క్రిందికి కదుటుగా జారిన
మనుజసింహుఁడవని మాటకొనిన
యజ్ఞసిగ్గరువక నొగ్గచేజాచిన
వసలక వసుధీశు వధకుజనిన
మునివృత్తిచే ఘోర వనములు చేరిన
ప్రథలమూర్తి నటించు పాటుబడిన

గీ. దో ప్రతాపంబుగల ప్రబుద్ధుండ వనిన
కలికితనమును జూపియు గర్వపడిన
నిన్ను బోనీక మడియింతు నిమిషమునను
నిగుడి నాముందటను వేగ నిలువు క్రిష్ణా।

సంవాదము–దర్వు–శంకరాభరణము–ఆదితాళము

కృ. ఏమిరా చాణూర నీకు యింతిగర్వమేలరా ఓరి ♦ భీమమల్లారణము
నా నీవీచామణతురా।

చా। నావీచమణచగ నందనందాన నీచేతనాన ♦ యేపూర్ణ నినుబట్టి
యమునిదావు చేత్తురా।

కృ। యమునిదావు చేర్చ్చకవినీ నిమిషమించటనుండనివ్వనూ సమరమునకు
దొడరినాతో సాము జేయరా।

చా। నాము జేయు నట్టిగట్టి జట్టితనము యుంటేసార్వ ♦ శ్యాముని యెదుట
పట్లు పట్టుదమురారా।

కృ। పట్టితినా మెడమచాత గట్టిగా కరమూలురెండు ♦ విట్టలముగ నాదు
పట్టు విడిపించుకోరా।

చా। విడిపించుకుంటిని నాదుపిడికిట నీనోటియందు ♦ గుడగుడాద
రక్తములు ప్రవళ్ళ గుద్దెదవాడు।

కృ। ధరణిలో యిగుడూరిధాముడౌ శ్రీరాముడనుచు ♦ మదిలోనవన్ను
దెలియవేమిరా।

చా। దెలిసియున్న కాడగొల్ల కులమునజన్మించి వెన్న ♦ పలుమారు
దొంగిలించిన్న కలుగాకివనుచు।

సంధి – వాక్యము

వ. ఇవ్విధంబున కారిడువుడు పౌరుషంబులువల్కుచు మల్లయుద్ధంబునకు దొడరిన శ్రీ క్రిష్ణుండు చాణూరునిఁ బట్టి వధియించె తదనంతరంబు బలరాముండు ముష్టికునితో డాకొనగి వష్ట్రప్రాణుని గావించె

నయ్యాయికయొ్యంబున చెక్కనమల్లులునక్కడనుండగా జాలక గ్రక్కునదిక్కుం
దరికిరంతా।

ఉ॥ మల్లురజంపిగోపకుల నమ్మాజముల్లో త్స్యగరాజరేఖతో ।
ఘల్లన పాదపద్మముల బెల్లుగనందెలు మ్రోయగవచ్చినా।
వల్లవరాజనందనుల వారకజూచి మహీసురాదులెల్ల ।
సంస్తుతించిరి ప్రియంబుగ గంసుడుదక్క నందరున్॥

1. సందడిజేయకుడీ ♦ సభికులారా ♦ సందడిజేయకుడీ।
2. సందడిసేయకుడీసకలజనంబులిం♦పొందుమల్లరంగమందిరమందున।సం।
3. మల్లరణంబున చాణూరాదుల♦మల్లులజంపిరీ గొల్లలనుచుమీరు। సం।
4. అల్ల యిగుడూరివారివిభులనిగొల్ల♦పిల్లలకొనియాడచెల్లునేమనకింక।స।

వ. ఓహో సభాజనంబులారా మీకలకలంబులుమాని ఈవలువ
లగు యదువుల పలువిధంబులపొగడక మమ్ము చులకచేయక నిలువ
రయ్యా సభికులారా.

సంధి-వ. అని యివ్విధంబునసభాజనంబుల గలకలంబులునివారించి
మంత్రులంజూచి గంసమహీపాలుం డిట్లనియె,

కంసుని వాక్యము - తద్య - పూరి - ఆది

ద్రొబ్బుడీ బాలకులనూ ♦ ఓమంత్రులారా ♦ ద్రొబ్బుడీ।
1. ద్రొబ్బుడిబాలకులను దౌర్గర్వచిత్తులను ♦ నిబ్బరమింతలేక గొబ్బున
మెడబట్టి। ద్రొ।
2. పొగరుమిగిలి చాలానిగుడుచు నున్నవారు ♦ తెగువతోడుత మన
నగరివాకిలివెడల। ద్రొబ్బుడీ।
3. చాణూరముష్టికుల సంహరించిన జగ ♦ ప్రాణులమని మనతులలేక
యున్నవారూ। ద్రొబ్బుడీ।
4. భూమిలో యిగుడూరి స్వాములైన ♦ బలోద్ధాముల మనియున్న
రామకృష్ణులవేగా। ద్రొబ్బుడీ।

ఉ. వల్లవబాలురంనగరి వాకిటకింవెడలంగ ద్రొబ్బుడీ ।
గొల్లలమట్టికోల్గొనుడు క్రూరునినందునిగట్టిదుర్వికిన్ ।
తెల్లముగాగనేడువసు దేవునిజంపుడు తండ్రిగాడువీ ।
డెల్లవిధంబులన్ బరుస నిప్పుడు కావరు దుగ్రసేనునిన్॥

సంధి-వ. అనసమయంబునా,

క. మరకరిపై హర్యక్షము,
వెరకలంఘించినటుల వృష్ణ్యకునిపై,

యమునస త్రమ గర్వుండును,
పదరక లంఘించె పోర పటలముదలకన్,

క. అప్పుడు కంసన్నృపాలుడు,
తప్పక కన్గొనియుభక్త ధర్మురై తమునా,
రొప్పక రణశూరుండని,
దెప్పరముగ బాగడవాను దేవునకనియెన్.

సంవాదము - దరువు - మధ్యమావతి - అటతాళము.

కం. బాలుడనీకింతా గర్వమా ♦ నాతో ♦ బవరాము సేయనీతరమా పాలాక్షుదివిజేంద్ర బ్రహ్మాదులైనను ♦ వాలాయముగ గెల్వజాలుదురే వన్ను ♦ మేలుమేలు ధళీమనంబున జాలినొందక బేలవైయూ ♦ లీల క్రేలగనేలరా నాక్రూలనిటు గోపాలతోలగుము॥ బాలు॥

కృ. చాలూరా కంసభూపాలా ♦ నీకు ♦ కాలము దీరేనీవేళా ♦ పాలాక్షభారతీ లోలాదులైన ఘో ♦ రాలములో గెల్వచాలరంటివిలక్ష్మి రోలుడని నామాలమెఱుగక బాలిశుడవై క్రేలెదవు గర ♦ కాలమున నపలీలగాయమ ప్రోలువడు నీవేళబనిచెద॥ చాలూర॥

కంస. గొల్లకులమానందు బుట్టి ♦ పెరుగుగొల్లగదని గ్రొవ్వుబట్టి ♦ బల్లిదులైచాల బరగుమాపోటిమా ♦ వల్లాభులెదుటను వదలకనిలదియు వల్లదంబులు బలుకనీకును చెల్లునే రాభల్లమునని ♦ మల్లరంగమునందు నీతలద్రొల్లజేసెద వల్లవార్భక॥ బాలుడ॥

కృ. యేమిరామము గొల్లలంటివా ♦ మేనమామవు నీవగుట గనవా ♦ నేమముదెలియక తామసమునందు ♦ భూమిపై నెదుటను పోనాడకురముమ్ము ♦ భూమిలో యిగుడూరి శ్రీరఘురాముడీ క్రిష్ణుండం టను ♦ నీమంబున దెలియక ఎను నీచవాక్యము లాడనేలరా॥ చాలు॥

సంధి - వాక్యము

ద్విపద. అప్పుడు శ్రీక్రిష్ణ డాగ్రహంబునను ♦ తప్పక కంసభూ ధవునివీక్షించి ♦ పక్షీంద్రుడురగంబు పట్టినరీతి ♦ తక్షణంబునభోజ ధర ణీశు కేశ ♦ బంధంబుబట్టియు ధగ్నకిరీట ♦ బంధురహారంబు లెల్ల భంగంబులభంగి ఝల్లుఝల్లునరాల చయ్యనరాల ♦ బల్లిదుండైచాల బడద్రొబ్బవేగ ♦ మంచాగ్రమునమండి మహిమీదగూలి యేమి ♦ సంచారమును లేక జనులకు నంద ♦ బాచతత్వముపొంది పడయుండగరిని ♦ వాచాగ్యనిద్ధిపదగిదిని బాహు ♦ బలమునీడ్చెను పార్థివోత్తముని ♦ చలమున యిగుడూరు శౌరి క్రిష్ణుండు.

దరువు - శంకరాభరణము - ఆది

1. ఎంతచిత్రంబై యున్నది । ఈ కంసునివధ ఎంచి జూడమది॥ ఎంత॥
2. అంతరంగమునందు చాలా । వింతలుగ భూకాంతుడగునే॥ ఎంత॥
3. మంచము పై వసియించు వానిని - మాధవుడును ధరపడద్రోయగను ।
4. యెంచితెంబుగ నేసంచారము లుంచక నటు పంచత్వము బొందెను॥ ఎం॥
5. రోమహ్వాదులెల్లా నని ద్రా । భాషిత పాపంబులు పోయెక । దోష రహితలంకృతుండై । కేశవుని యతని జెందెరుగదు వడి॥ ఎంత॥
6. ధారుణిలో యుగదూరు నేలిన । శ్రీరఘురాముని చెలువు వహించిన । జారచోరుని నందతనయుని చారుతేజ్వాల సన్నిధి జేరెను॥ ఎంత॥

క. ఇటువలె జరిగిన పిమ్మట ।
పటుతర గంభీర కంస పతిసోదరులున్ ।
తటుకున నటు జనుదెంచిన ।
దిటముగ రాముండు వారి తెగటార్చె నొగిన్॥

అస్తివేమము కథ - ద్విపద

ఈ రీతి కంసావనీంద్ర చంద్రుండు । ధారుణి గూలిన తద్వార్త వినియు । పతిని ముద్దుల భార్య లబ్జలోచనలు । రతిరూపసన్నిభల్ రాజీవ ముఖులు । నలినీల వేణులు నవలమానసులు । జలజపాణులు జరాసంధుని సుతలు । అస్తియు ప్రాప్తియు నతివలిద్దరును । దుస్తరంబైనట్టి దుఃఖంబు చేత । పరువడి మల్లరంగము జేరవచ్చి । పుడమి పై బడియున్న పురుషుని గాంచి । వారల యుగదూరి వాము నెన్నుచును । భోరున నేడ్చుచు పాలతులిట్లనిరి,

దరువు - శోకవరాళి - ఆది

పోతివే - ప్రాణేశ విభు । పోతివే॥

1. పోతివే మము బాసి పుణ్యలోకము చేర । యేతీరు బ్రతుకుదు మేమిచ్చటమింక॥ పోతివే॥
2. నినుగూడి సౌఖ్యము లనుభవింతుమని । మనమున నమ్మియు గొనకొనియుంటిమి॥ పోతివే॥
3. నమ్మితిగా ప్రియమా కన్నులకింపుగ । నెన్నడు జూతుమో నిన్ను ప్రాణేశ్వరా॥ పోతివే॥
5. ధరణిలో యుగదూరి ధాముని దయలేక । ధరణీశ మీకిట్టి మరణము గలిగెనే॥ పోతివే॥

సీ. గోపాలసింహంబు కోపించి పెల్చాడి
నినుగజేంద్రుని భంగి నేడుగూలె

యాదవేంద్రానిల మాఖిలజవమున
విను మహీజములూర్చి నేల వ్రాల్చి
మానుగ శాంబోధి వారియుద్వేలమై
విను దివికై పడి నేడు ముంచ
దేవకీసుతవజ్ర దేవగిలల రంగ
విను కొండక్రియ నేడు నిహతు జేసె
గీ. హా మనోనాథ హా వీర హా మహాత్మ
హా మహారాజ యీవిట్లు హతుఁడవైన
మనుచు మున్నారగ మక్కట మముఁ బ్రోచు
కర్తలెవ్వారు జగతిపై గలరయొక్కొ

1. నన్ను బాసి నీ వేగితివా ॥ నిమిషమైనా ప్రాణనాథా ॥ నన్నుగా
మన్నించి నన్ను బాసిపోవ న్యాయమా నీ॥ నన్ను॥
2. విపులసుందరా నన్నాదరించు నా యవిజయుంబూ నెరుగవకటా ॥ ఇపుడు
గల్గా శోకార్ణవమగ్నమైతేమి సేయుదు నాథా॥ నన్ను॥
3. భూమినీనా గుణగరిమ ధామ యైనా రాముని కనుమా ॥ ప్రేమమున
పై లేచి రావేమే హా మనోవల్లభా నేడు॥ నన్ను

సీ. నరనాథ దేవకీ నందనుండనుమూడు
ఘనముగా మానుమీవు బంధినట్టి
పూతన పరిమార్చి బోలియు నా శకటుని
వరతృణావర్తుని వసధగూల్చె
ఘోటకాసురుబట్టి కుంభిని బడగూల్చె
రాముని బెమార్చె భీమముగను
మరి నీవు పిలిపించి మధురాపురికి జేర
నేడు చాణూరుని నిహతు జేసె
గీ. సత్త్వశ్రీకృష్ణు మహిమంబు లరయలేక
సమ్మహానుభావు డోడరియు నకటనీవు
మరణమునుగాంటినిప్పుడు మహీతలమున
పార్థివోత్తమ మేమిట్లు బ్రతుకగలము
గీ. ఇందు కృష్ణుని తో నీకు వైరమనుచు
బుధజనంబులు నెవరైన భువితలమున
పలువిధంబుల నీకును దెలుపరైరి
యేమిసేయుదుమింక దిక్కెవరు మాకు,

బా॥
[illegible]ండు.

సంధి వాక్యము

వ. అని విలపించుచున్న రాజవల్లభుల నూరార్చి జగద్వల్లభుండైన వారికంసాదులకుఁ బరలోక సంస్కారంబులు సేయించి దేవకీ వసుదేవుల విడిపించి మాతామహుండైన యుగ్రసేనునిఁ రాజ్యాభిషిక్తుఁ గావించి తొల్లి కంసభీతులై విదేశంబులఁ గృశించుచున్న యదువృష్ణి భోజ మరుద్దశార్హ కుకురాంధక ప్రముఖులగు సకలజ్ఞాతి బంధుజనంబుల రావించి చిత్తంబులలర విత్తంబులిచ్చి వారి వారి స్థానంబుల నుండ నియమించి నందాదులైన గోపకులను బృందావనంబున రేపల్లెయందు నుండ బనిచి గోవిందుండు బలభద్ర సహితుండై మధురాపురంబున సుఖంబుగా కాలంబు గడపుచుండిరి.

ద్విపద

అనుచు పరీక్షన్మహారాజునకును వినిపించె శుకయోగి విబుధేశ్వరుండు ♦ వనిచక్రపాణి పాదాబ్జరంభవుడు ♦ మునిగణంబు కొనియెడు కావ్యకులుండు ♦ శ్రీరఘుపతివంశగోత్ర సీతాంశకుడు ♦ వారకయల్లసూరు వంశశేఖరుడు ♦ సరిసిరెడ్డి కిరానంతచార్యగురుడు ♦ ఎగసిన్హాస పితామహదేయుండు ♦ పరసాన్వయాంబుధి శశిధరుండైన సరస వెంకట నరసింహగొల్లవారు యను ♦ మతి నిజహృదయాబ్జంబునందు ♦ గొనకొని విష్ణుకొని గురుభక్తితోడ ♦ వలనొప్పయి యాకంసు వధయను పేర ♦ విలసిల్లు శ్రీకృష్ణ విజయనాటకము ♦ దశరథసుతు పేర దైత్యారి పేర ♦ పశుపతి నాయువి భంజను పేర ♦ ధరణిలో యుగుదూరి ధాముని పేర ♦ విరచించ వేడ్కతో విబుధులు మెచ్చ ♦ పరుసగా నెవ్వరు వ్రాసినగాని ♦ పరసమ్మతితోడ చదివినగాని ♦ కర మర్థినాడిన కమలలోచనుని ♦ కరుణారసంబున సగ్గుభాగ్యములు ♦ నందాక రవిచంద్రు లందాక తార ♦ లందాక వేదంబు లందాక వారు ♦ లందాక హరిహరు లందాక గిరులు ♦ నందాక నీకథ యభివృద్ధియగును ॥

మంగళహారతి — తోడిరాగము — అటతాళము

1. మంగళమని పాడరే ♦ మానినులారా — మంగళమని పాడరే॥ మం॥
2. మంగళాకార విహంగవాహనదైత్య ♦ భంగాభరిత రథాంగ
   శుభాంగ యని॥ మంగళ॥
3. దశరథునకుపుత్రుడైనే ♦ తాటకిని గొట్టి ♦ ధరణిపై [illegible] ♦ పశుపతి
   విల్లువంచి బాహుబలాఢ్యుడై ♦ శశిముఖి సీతను పెండ్లాడ్నవానికి॥ మం॥

4. జనకునాజ్ఞను బూనెనే ♦ తమ్మునికూడి వనమునకేగెంచెను ♦ దనుజ
వీరులబట్టి దర్పమడంచియు ♦ కపిసిమారీచుని దునిమినస్వామికి ॥మం॥

5. సురపతిసుతుద్రుంచెనే ♦ సుగ్రీవుని ♦ సొంపుగాపాలించెనే ♦ కపిదళ
సేనలవిరివిగాకవగూర్చి ♦ శరధిబంధించిన శౌర్యశాలికి జయ॥ మం॥

6. లంకాపురముజొచ్చెనే ♦ దశకంఠుని ♦ బింకమునణగించెనే ♦ గొంకక
సాకేత కువలయాధీశుడై ♦ పొంకమా యుగుదూరు బ్రోచిన స్వామికి
మంగళమునిపాడరే॥

శ్రీ కృష్ణ విజయ మను

కంసవధ - నాటకము

సం పూ ర్ణ ము.

శ్రీ ఎల్. వి. ప్రెస్సు, మదరాసు—(1-8-1949)

(శకుంతలా) వెండ్రుకలు పెరుగు తైలము



భూలోకమునందు స్త్రీ పురుషుల కిద్దరికిని ఆనందము అలంకార మను నది [illegible] కృపా కటా [illegible] వెండ్రుకలు [illegible] తైలమును [illegible] వెండ్రుకలను [illegible] వెండ్రుకలు పెరిగి నలుపువన్నెగా [illegible] చల్లని పార్వ నిచ్చి [illegible] శుభ్రముగా [illegible] నీరు [illegible] తల త్రిప్పుట, దేహాంబున [illegible] కలబంతకంపు మనో వ్యాకులము, జ్ఞాపకమరుపు [illegible] సర్వ [illegible] వ్యాధులను పోగొట్టి దేహమునకు [illegible] సుఖమునను తేజమ్ము నిచ్చును ఈ తై[illegible] ఉపయోగించ వలయును. [illegible] 1-8 [illegible]-0-0

నేత్రాంజనము



ఈ తైలము [illegible] కన్నుల [illegible] గిన మొదల [illegible] నీరు [illegible] పెరుగుట [illegible] మొదలగు వ్యాధు లను హరించును. సీసా 2-8 1-0-0

[illegible] తైలము

(చెవి బాధకు సంజీవి)




చెవిలో [illegible] పైత్యం చెవి పోట్లు యిటివిరును [illegible] నోటీసులో చెప్పినట్లు రెండుపూటలు [illegible] చెవి లో విడిచి దూదిలేక నన్నటి గుడ్డతో అయినను మూసిపెట్టవలయును [illegible] సీసా [illegible]-8 1-0-0

సి. వి. కృష్ణా [illegible]

తపాలు పెట్టె నెం. 1805 మదరాసు 1.

చంద్రాస్ టానిక్కు

చంద్రాస్‌టానిక్కు అను ఔషధంబు మాయందలి [illegible] అగు వనమూలికలచేతను తయారుచేయబడి జనులకు మిక్కిలి ప్రశస్తకారియగు పరమశ్రేష్టమయిన యౌషధ రాజము.



చంద్రాస్‌టానిక్కు అను ఔషధము బలహీ దేహపరిశ్రమ, తలత్రిప్పుట, నపుంసకత్వం తొలగించి దేహంబునకు బలంబును కలిగించును మనసంబు లేనివారికికూడ ఈ ఔషధంబును పుచ్చుకొనిన లింగమునకు బలంబును కలిగించి ఇంద్రియపటుత్వమును, దేహ దారుఢ్యంబును కలుగచేయు గొప్ప ఔషధరాజము,

చంద్రాస్‌టానిక్కు అను ఔషధము జీర్ణశక్తి లేనివారికి ఈ ఔషధము పుచ్చుకొన్న వెంటనే ఆకలిని కలిగించి యెటువంటి పదార్థంబు నయినను శరీరలో జీర్ణంబు కలిగించి రక్తంబును వృద్ధిపఱచి దేహపటుత్వంబును కలిగించు గొప్పదగు ఔషధరాజము.

చంద్రాస్‌టానిక్కు ఈ ఔషధంబుతో సమానమగు టానిక్కు మరియేదియును లేదు నరంబులకు బలంబును కలుగచేసి వృద్ధులను నవ వయోవంతులుగ చేయును.

ఈ ఔషధము పుచ్చుకొను విధంబు;—భోజనంబునకు ముందు ఈ ఔషధంబును కొంత చల్లని మంచినీళ్ళలో అర్థ టీ స్పూను మొదలు ఒక టీ స్పూనువరకు కలిపి పుచ్చుకొనవలయును దినంబునకు 3 పర్యాయములు పుచ్చుకొనవలయును మందుపుచ్చుకొనిన వెంటనే యేదయిన ఆహారంబు భుజించవలయును దీనికి యేలాటిపథ్యం లేదు.

సీసా 1-కి రూ. 1-8-0 మాత్రమే 3-కి రూ. 4-0-0

రహస్యతిలా

ఇది లింగముయొక్క నరములు దృఢపఱచి ధాతువృద్ధిని కలుగచేయును నపుంసకత్వమును పారద్రోలును యిది పురుషులుతప్ప స్త్రీ[illegible] ఉపయో[illegible]నకూడదు.

దీని వెల రూపాయలు 1. మాత్రమే

పి. వి. కృష్ణా బుక్ డిపో.,

[illegible] నెం. 1805 మదరాసు 1.

హనుమంత సంజీవి లేహ్యము



ఈ దివ్యౌషధము 40 దినములు సేవించినయెడల
వ్యవమునందు కేవలము స్త్రీలోలురై యుండుట
చే దేహపటుత్వముతప్పి సత్తువలేనివారై జీర్ణ
శక్తిలేక బలముడిగి జ్ఞాపకశక్తిలేక సంభోగవాంఛ
తృప్తిగాలేనివారల దుఃఖమును పోగొట్టి శుక్లమును
వృద్ధిపరచి యవ్వనవంతులుగా చేయుటయందు ప్ర
సిద్ధికెక్కినది. యీ దివ్యౌషధము నపుంసకత్వము త్వరితస్ఖలనము లింగ
ముయొక్క అశక్తతను పోగొట్టి నరములకు బలమిచ్చును యీ లేహ్యభక్ష
ణము వున్నవాయువు పార్శ్వవాయువు పిత్తముయొక్కం నోరూరుట వగరు
పుట్టుట తలత్రిప్పుట రొమ్మునొప్పి కాళ్ళుచేతులుపోట్లు మేహశాంతి అశక్తి
ప్రమేహములైనవి నివర్తించి ధాతుపుష్టిపొంది సౌఖ్యమును కలుగజేయును.

డబ్బి 1-కి 2-0-0 డబ్బీలు 3-కి 5-0-0

దృఢధాతుకరణి



ఇది అనేక కారణములచేత శుక్లదోషమేర్పడి దేహ
పటుత్వముచెడి జీర్ణశక్తియు సంభోగవాంఛయు లేక
కష్టములో కాలము గడుపువారిని రక్షించు సంజీవ
కరణి యీ లేహ్యము నీరయిన శుక్లంబును మణివలె
గట్టిపరచి రతియందు శీఘ్ర వీర్యస్ఖలనము పోగొ
ట్టును సకల మేహములు మూలరోగములు యగ్ని
మాంద్యం, ముఖరోగములు. సోమరితనము, నడుమును, కాళ్ళను నొ
ప్పులు మొదలగు బలహీనముచే గలుగు సకల దుర్గుణములను నిశ్శేషం
బుగా ఖండించును. స్త్రీలకు గలుగు తెలుపు యెరుపు మొదలగు సకల
వ్యాధులను పోగొట్టును, శరీరబలమును హెచ్చించును బాల్యత్వమున
గరిసిన వెంట్రుకలను నలుపుచేయును ఇంద్రియ నష్టముచేత కలుచయు
టవలన బలహీనతచే గ్రుశించినవారు యీ దివ్యౌషధంబును 40 దిన
ములు సేవించిన పశ్చాత్ప్రయ్యంబగు శుక్లవృద్ధిపొంది నవయవ్వన వంతు
లై సర్వసుఖము లనుభవింపశక్తులగుదురు. బాలుర గర్భిణీస్త్రీలు
వృద్ధులు సదాభుజించి సంపూర్ణ ధాతుపుష్టిని పొందవచ్చును.


40 గోళీలకు 4-0-0

పి. వి. కృష్ణా బుక్ డిపో.,

తపాలుపెట్టె నెం. 1805 మదరాసు 1.

సర్వవిషసంజీవిని

తేలుకాటు పసరుమందు



ఇది నూతనముగా కనిపెట్టబడిన సాధనమైన ఔషధము దీనిని ప్రయోగించిన 5 నిముష ములోపల ఘోరక్రూరబాధను చల్లార్చి చల్లదనము కలిగించును తేలుకుట్టిన యెడల అర్ధగంటలో వచ్చినవారు మందు వేసిన వెనుక ఆనందముతో నవ్వుచు వెళ్ళును. సీసా 1-కి 1-0

12 సీసాలు 6-0

కస్తూరి మాత్రలు

ఈ మాత్రలు బలకారమైన బలుబు నిచ్చి తాంబూలముతో పుచ్చుకొనవలెను. గర్భిణీ స్త్రీలు తాంబూలముతో భుజించిన యెడల సుఖముగ ప్రసవించుదురు. ధర - 2-0 మాత్రమే

రోమసంహారి

దేహమునందు గల రోమములు వెంట్రుకలను పోగొట్టుటకు ఈ పౌడరును ఉపయోగించినచో నే యొక్క నొప్పి యుండదు. శుభ్రముగా వెంట్రుకలు పోవును 3 సీసాలు ధర 1 రూపాయి

తలనొప్పి మందు



ఈ ఔషధమువలన తీరునట్టి వ్యాధులు:— కీళ్ళనొప్పులు, తొడనొప్పులు, పదములనొప్పులు, పార్శ్వవాయువు, శిరోరోగము, ఒంటికాలనొప్పి, పార్శ్వనొప్పులు కంఠనొప్పి శిరోభాగము ఇంకను కొన్ని వ్యాధులు ఈ తైలము 3, 4, సారులు 5-నిముషములు లేక ఇరువది నిముషములకు ఒకతేప రుద్దుచుండినయెడల పైచెప్పిన వ్యాధులంతయు నశించిపోవును. దీనిని ఉపయోగించు విధము ఔషధముతో పంపబడును

సీసా 1-కి ధర 1-0-0 డజను 1-కి ధర 5-0-0

సి. వి. కృష్ణా బుక్ డిపో.,

ట్టి నెం. 1805 మదరాసు 1.

మందుల ప్రకటన

ఇందులో కనుబరచిన మందులన్నియు శాస్త్రపద్ధతి ననుసరించి [illegible]గారు చేయబడియున్నవి మీరు వ్యాధికి తగుమందు గుర్తింప తెలి[illegible]చో, మీరు వ్యాధి లక్షణములు వ్రాయించిన తగిన మందులు పరీ[illegible]ంచి పంపెదము.

ఆనేకులు ప్రయోగించి యోగ్యతాపత్రములు [illegible]

పుత్ర సంతాన సంజీవి నూనె.



స్త్రీలయొక్క గర్భమున పురుగులు చేరి ఇం[illegible]దియమును నాశనము[illegible] చేతను పదేపదే భోగేచ్ఛ[illegible]యుటవలను గర్భగోళమునందు కండపెరిగి రక్త[illegible] వృద్ధియున్నను, వాయువు పైత్యము చేరినను స్త్రీలకు [illegible]ర్భము, నిలువదు. అట్టివారు ఈ నూనెను [illegible] [illegible]యంకాలముల యందు 1-టి లేక 3 డ్రాములు [illegible] [illegible]నిక చొప్పున 15 రోజులు సేవించినచో గర్భగో[illegible]మునందు అరు విధములగు రోగములను నివ[illegible] [illegible] ఆ మరు నెలలోన గర్భము నిలుచును. కొందరికి [illegible]-3 నెలలవరకు నిలిచి పిమ్మట పోవుట కలదు అట్టి వారికికూడా యీ ఔషధము పరమ శ్రేష్టమైనది. [illegible]ర్యబృంద సహోదరులారా ఈ పుత్రసంతాన [illegible] [illegible]ను గొని ఒక పర్యాయము మీ యింటిలో స్త్రీలకు [illegible] [illegible]. ఈ పుత్రసంతాన పరమశ్రేష్టమైనది స్త్రీలపాలిటి సంప్రద[illegible], పుత్రులు లేనివారికి పుత్రసంతానము కలుగజేసి ఆనందింపజేయు [illegible] యాదిరొకటిరెండు [illegible]. సీసా 1-కి 2-1-0 [illegible] [illegible] 5-0-0

[illegible]కస్పరైన ధాతుపుష్టికి	2- 0	[illegible]లరోగ సంజీవి [illegible]	2- 0
[illegible]గరోగనివారిణి	1- 4	ధాతువృద్ధిమాత్రలు	1- 0
జ్వరమాత్రలు	0-12	దృఢధాతు [illegible]	2- 0
[illegible]గశోకనివారణ గుళికలు	1- 0	[illegible] ([illegible])	2- 8
ఊరుపిచ్చుక సత్తువ లేహ్యం	2- 0	జీవా ([illegible])	2- 8
చంద్రామృతము	1- 8	[illegible] 2-3	1- 0
[illegible]డ్లపాడి [illegible] 4-కి	1- 0	[illegible]	1- 0

సి. వి. కృష్ణా [illegible] [illegible].,

తోపాలు పెట్టె నెం. 1805 మద్రాసు 1.